

అద్వితీయం

శంకుస్థాపనతో అమరావతికి మహర్దశ

పడి లేవడం కెరటం గుణం. అమరావతి కూడా ఓ కెరటమే. వైసీపీ హయాంలో వెనకడుగు పడినా.. కూటమి ప్రభుత్వం వచ్చాక రెట్టింపు ఆశలతో మళ్లీ ఎగసిపడుతోంది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా రూ.49 వేల కోట్ల పనులతో ఆవిష్కృతం కాబోతోంది. ఇంకా రూ.61 వేల కోట్ల పనులు చేపట్టే అవకాశం కూడా ఉండటం, రాజధాని చుట్టుపక్కల కీలకమైన మౌలిక సదుపాయాలకు బీజం పడుతుండటంతో ఆశల అమరావతి సాకారమయ్యేందుకు ఈ పునః ప్రారంభోత్సవం కీలకం కానుంది.

ఆంధ్రుల కలల రాజధాని అమరావతి చరిత్రలో మరో సువర్ణాధ్యాయానికి నేడు తెరలేవనుంది. ఐదేళ్ల బానిస సంకెళ్లను తెంచుకుని సంకల్ప బలంతో ముందుకుసాగే సమయం వచ్చేసింది. చిట్టడవి నుంచి చరిత్రలో లిఖించే స్థాయికి చేరుకునే శుభ ముహూర్తం కొద్దినిమిషాల్లో ఆవిష్కృతం కానుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం 'అమరావతి 2.0'కు శ్రీకారం చుట్టనుండటంతో సర్వత్రా పండుగ వాతావరణం నెలకొంది. అంగరంగ వైభవంగా జరిగే ఈ వేడుకకు రాష్ట్రవ్యాప్తంగా లక్షల జనాభా తరలివస్తుండగా, రాజధాని రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. ఏర్పాట్లు కూడా భారీస్థాయిలో ఉండటం, అమరావతితో పాటు కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతుండటంతో అంతటా ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక అమరావతి అడ్డంకులకు చెల్లు.. అక్రమాలకు చెల్లు.. ఇకపై అన్నీ మంచి శకునములే.. శుభసూచకములే.. అంటూ హర్షిస్తున్నారు.

● రారండోయ్.. వేడుక చూద్దాం..



శంకుస్థాపన పైలాన్ సిద్ధం

- గతంలో రూ.15 వేల కోట్ల పనులతో నిర్మాణానికి శ్రీకారం
- తాజాగా అంతకు మూడు రెట్ల పనులతో పునర్నిర్మాణం
- రూ.49 వేల కోట్లకు పనులకు టెండర్లు
- రూ.61 వేల కోట్లకు చేపట్టాల్సిన పనులు
- కేంద్ర, ప్రైవేట్ సంస్థల పెట్టుబడులు మరో రూ.30 వేల కోట్లు
- అదనపు భూ సమీకరణ జరిపితే మరింత పెరిగే అవకాశం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని అమరావతి నిర్మాణం రూ.15 వేల కోట్ల విలువైన పనులతో మొదలైంది. తాజాగా పునర్నిర్మాణాన్ని పురస్కరించుకుని అంతకుమించి రూ.70 వేల కోట్ల పనులతో శ్రీకారం చుట్టగా, రూ.49 వేల కోట్ల విలువైన పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఇక అమరావతిలో కేంద్ర సంస్థలు, ప్రైవేట్ సంస్థలు పెట్టే పెట్టుబడులు కలిపితే మొత్తం రూ.లక్షన్నర కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇప్పటికే రూ.30 వేల కోట్ల మేర అమరావతి పెట్టుబడులను ఆకర్షించింది. విద్య, పరిశోధనాభివృద్ధి, ఆరోగ్యం, ఆతిథ్యం, బ్యాంకులు, కేంద్ర సంస్థల రూపేణా రూ.30 వేల కోట్ల పెట్టుబడుల సమీకరణ జరిగింది. ఈ సంస్థలన్నీ శంకుస్థాపన అనంతరం పనులు ప్రారంభించనున్నాయి. పునర్నిర్మాణ పనుల కోసం సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నుంచి నిధుల సమీకరణ జరుపుతున్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, గృహ నిర్మాణం, వ్యాపారాల నిర్వహణకు అవసరమైన నిర్మాణ కార్యకలాపాలకు కూడా శ్రీకారం చుడుతుండటంతో పెట్టుబడులు మరిన్ని పెరిగే అవకాశముంది. వీటన్నింటి నేపథ్యంలో అమరావతి విస్తరణ కోసం మరో 44 వేల ఎకరాలను సమీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. శంకుస్థాపన అనంతరం దీనిపై ప్రకటన చేసే అవకాశముంది.



కనకదుర్గమ్మ వారధిపై జనసేన, బీజేపీ, టీడీపీ జెండాల రెపరెపలు

మౌలికసదుపాయాల కల్పన

అమరావతి చుట్టూ మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుడుతున్నారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టుకు అయ్యే రూ.35 వేల కోట్ల ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది. ఈ మెగా ప్రాజెక్టు సాకారమైతే అమరావతే కాకుండా రాజధాని ప్రాంత పరిధిలోని కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలు కూడా అభివృద్ధి చెందుతాయి. ఈ భారీ ప్రాజెక్టుకు ఇటీవలే కేంద్రం అనుమతులిచ్చింది. భూ సేకరణ దిశగా అడుగులు

మిగతా 6లో..



పునః సంకల్పం

నేడే అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన

నేటి మధ్యాహ్నం రాజధాని రానున్న ప్రధాని నరేంద్రమోదీ

- అందంగా ముస్తాబైన రాజధాని ప్రాంతాలు, రహదారులు
- ఇప్పటికే పూర్తయిన భారీ సభా వేదికలు, పైలాన్
- కూటమి జెండాలతో కళకళలాడుతున్న ప్రధాన రోడ్లు
- కేంద్ర బలగాల పర్యవేక్షణలో సభా ప్రాంగణం
- రాజధాని రైతులకు ప్రాధాన్యం.. సింహభాగం గ్యాలరీలు
- రాష్ట్రవ్యాప్తంగా రానున్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- మొత్తం 3 వేల బస్సుల్లో తరలిరానున్న ప్రజలు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు ప్రత్యేక గ్యాలరీ

అందంగా రహదారులు

రాజధానికి చేరుకునే రోడ్లు పచ్చదనంతో అందంగా ఆకట్టుకుంటున్నాయి. రోడ్లకు ఇరువైపులా ఉన్న మట్టిని తొలగించడంతో పాటు డివైడర్ మధ్యలో ఉన్న మొక్కలకు నీరందేలా డ్రిప్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు సేదతీరడానికి ప్రతి 500 మీటర్లకు ఒక టెంట్ వేశారు.



రాజధానిలో ముస్తాబైన సభా వేదిక



పీఎం కాన్వాయ్ ట్రయల్ రన్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు సర్వం సిద్ధమైంది. ఏర్పాట్లన్నీ గురువారం మధ్యాహ్నానికే కొలిక్కి వచ్చాయి. సభా ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. మూడు పొడవాటి వాటర్ ప్రూఫ్ టెంట్లతో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. మధ్యలో ఉన్న టెంట్‌కు అభిముఖంగా ప్రధాన వేదిక ఉంటుంది. ఒకవైపు ప్రత్యేక ఆహ్వానితులకు, మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాలకు చోటు కల్పించారు. మధ్యలో ఉన్న ప్రధాన వేదిక వద్ద డీ సర్కిల్ ఏర్పాటు చేశారు. ఈ సర్కిల్ దాటి లోపలికి ఎవరూ ప్రవేశించలేనంతగా ఏర్పాట్లు జరిగాయి. డీ సర్కిల్‌కు ముందుగా వీవీఐపీలకు ఒకవైపు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మీడియాకు మరోవైపు గ్యాలరీలు ఇచ్చారు. ఈ గ్యాలరీల వెనుక వైపు ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రింట్ మీడియా, సీనియర్ ఆఫీసర్లకు గ్యాలరీలు ఇచ్చారు. రెండో వరుస గ్యాలరీ తర్వాత రాజధాని రైతుల గ్యాలరీలు ఇచ్చారు. మొదటి వేదికలో కూడా రాజధాని రైతులకు గ్యాలరీలు ఉన్నాయి. మూడో వేదికలో సాంస్కృతిక బృందానికి, పారిశ్రామికవేత్తలకు, ఇతర వీఐపీలకు మొదటి, రెండు గ్యాలరీలు కేటాయించారు. మిగిలిన గ్యాలరీలన్నీ ప్రజలకు కేటాయించారు. సభలో సగభాగం అమరావతి రైతులకే సీట్లు ఇచ్చారు. వేదిక వెనుక వైపు ప్రధానమంత్రి కాన్వాయ్ ఆగటానికి పార్కింగ్ ప్లేస్ సిద్ధం చేశారు. అమరావతి పైలాన్ వెనుక హెచ్‌పీఎం రోడ్డును ఆనుకుని పీఎం కార్ల పార్కింగ్ ఉంటుంది. దీనికి కూతవేటు దూరంలో సీఎం గ్రీన్‌రూమ్, మంత్రుల గ్రీన్‌రూమ్స్, సీఎంవో రూమ్, డిప్యూటీ సీఎం రూమ్, ప్రభుత్వ అధికారుల రూమ్, ప్యాంట్రీ ఉంటాయి. వేదిక వెనుకభాగంలో మిగతా 6లో..

నిఘా నీడలో రాజధాని

రాజధానికి ప్రధానమంత్రి వస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం భద్రతను కట్టుదిట్టం చేసింది. పార్కింగ్ స్థలం మొదలు సభా ప్రాంగణానికి చేరుకునే వరకు అడుగడుగునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించింది. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎప్పటికప్పుడు సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించేందుకు పోలీసులతో పాటు ప్రత్యేక సాంకేతిక బృంద సభ్యులను కేటాయించారు. ఆధునిక టెక్నాలజీతో రూపుదిద్దుకున్న ఓఎల్ఈడీ స్క్రీన్లపై నిరంతరం డేగకన్నుతో నిఘా బృందాలు పరిశీలిస్తాయి. సభా ప్రాంగణాన్ని కేంద్ర బలగాలు పర్యవేక్షిస్తాయి.



'దివి' కల సాకారం!

● నేడు గుల్లలమోద క్షిపణి పరీక్షా కేంద్రానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న ప్రధాని 8లో

అందుబాటులోకి విజయవాడ - కాజీపేట మూడో లైన్

● నేడు ప్రధానితో ప్రారంభోత్సవం 6లో

నేటి ఉదయం నుంచే ట్రాఫిక్ ఆంక్షలు..

ఉద్యోగాలకు బేరం!

డీసీహెచ్ఎస్ పరిధిలోని ఆస్పత్రుల్లో 33 పోస్టుల భర్తీకి నెల కిందట నోటిఫికేషన్

- దరఖాస్తు చేసుకున్న 738 మంది నిరుద్యోగులు
- వెబ్‌సైట్‌లో సీనియారిటీ లిస్టు.. అభ్యంతరాల స్వీకరణ
- ఇదే అదనుగా ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారుల చేతివాటం
- ఒక్కో పోస్టుకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు
- ఆకాశరామన్న ఉత్తరాల ద్వారా ఫిర్యాదు చేసిన మెరిట్ అభ్యర్థులు

> డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ పరిధిలోని ఆస్పత్రుల్లో పోస్టుల భర్తీ వ్యవహారంలోకి రాజకీయ దళారులు రంగ ప్రవేశం చేశారు. డీసీహెచ్ఎస్ తమకు తెలుసునని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతో సిఫార్సు లేఖలు ఇప్పిస్తామని ఒక్కో పోస్టుకు రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు బేరాలు మాట్లాడుతున్నారు. దళారుల తీరుతో తమకు అన్యాయం జరుగుతుందని భావించిన మెరిట్ అభ్యర్థులు ఆకాశరామన్న ఉత్తరాల పేరుతో డీసీహెచ్ఎస్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విషయం వెలుగుచూసింది.

(ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం టౌన్): డీసీహెచ్ఎస్ (డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్) పరిధిలో గుడివాడ ఏరియా ఆస్పత్రి, అవనిగడ్డ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం, చల్లపల్లి, గూడూరు, పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు, గన్నవరంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఖాళీగా ఉన్న 33 పోస్టులకు నెల కిందట నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ పోస్టులకు 738 దరఖాస్తులు వచ్చాయి. ఒక బయోమెడికల్ ఇంజనీరు పోస్టుకు 22 మంది, రెండు రేడియోగ్రాఫర్ పోస్టులకు 45 మంది, ఒక గ్రేడ్-2 లాబ్ టెక్నీషియన్ పోస్టుకు 40 మంది, మూడు ఆడియో మెట్రికస్ పోస్టులకు తొమ్మిది మంది, ఒక గ్రేడ్-2 కౌన్సిలర్ పోస్టుకు 14 మంది, మూడు ఓటీ అసిస్టెంట్ పోస్టులకు 29 మంది, రెండు మెడికల్ రికార్డు అసిస్టెంట్ పోస్టులకు 124 మంది, 16 ఎంఎన్‌వో పోస్టులకు 317 మంది, రెండు ఆఫీసు సబార్డినేట్ పోస్టులకు 124 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రాజకీయ దళారీలు బయలు దేరారు. ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సు లేఖలను మిగతా 6లో..



చిలకలపూడి ప్రధాన కూడలిలో పాఠశాల స్థలం

రూ.5 కోట్ల పాఠశాల స్థలం కబ్జా..!

1975లో పాఠశాల కోసం 28 సెంట్లు కేటాయించిన ప్రభుత్వం

నాడు ఎయిడెడ్ పాఠశాల ఏర్పాటు చేసిన ఆనంద్

- సంతానం లేకపోవడంతో ఆనంద్ దంపతుల మరణానంతరం మూతపడిన పాఠశాల
- చిలకలపూడి, సర్కారుతోట మధ్య విలువైన స్థలం 15 ఏళ్లుగా ఖాళీగా ఉండటంతో అక్రమార్కుల కన్ను
- ఆనంద్‌కు 'దత్తపుత్రుడు ఉన్నాడు.. స్థలం అమ్మాడు' అంటూ తప్పుడు పత్రాల సృష్టి.. గుట్టుగా రిజిస్ట్రేషన్
- ఆక్రమణను అడ్డుకుంటామంటున్న పూర్వ విద్యార్థులు, స్థానికులు

> మచిలీపట్నంలో భూ ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో రామాలయం, మసీదు స్థలాలను ఆక్రమించిన ఆక్రమణదారులు.. మరికొందరితో కలిసి సుమారు రూ.5 కోట్ల విలువైన 28 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని తాజాగా కబ్జా చేశారు. నాడు ఆ స్థలంలో ఎయిడెడ్ పాఠశాలను నడిపిన దంపతుల దత్త పుత్రుడు తమకు ఈ స్థలం విక్రయించాడని పత్రాలు సృష్టించి గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఒకే సారి ఆ స్థలంలోకి వెళ్తే స్థానికుల నుంచి వ్యతిరేకత వస్తుందని భయపడిన అక్రమార్కులు స్థానిక పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిమొదలెట్టారు. విషయం బయటకు రావడంతో ఆక్రమణను అడ్డుకుంటామని పూర్వ విద్యార్థులు, స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: మచిలీపట్నంలోని చిలకలపూడి, సర్కారుతోట తదితర ప్రాంతాలు గత 50 సంవత్సరాల కిందటి వరకు రిజర్వు ఫారెస్ట్ భూములుగా ఉండేవి. ఈ రెండు ప్రాంతాల్లో వేలాది మంది నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉండటంతో భవిష్యత్తులో వారికి ఇళ్లస్థలాల విషయంలో ఇబ్బందులు రాకుండా అప్పట్లో నివాసం ఉంటున్న వారి నుంచి చదరపు గజం భూమికి రూపాయి చొప్పున నగదు కట్టించుకుని ఇళ్లస్థలాలుగా అప్పటి ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఈ ప్రాంతంలో పాఠశాల లేకపోవడంతో 1975లో అప్పటి చిలకలపూడి మునసబు కొండపల్లి కృష్ణారావు, స్థానికులు దాసరి నాంచారయ్య, శింగవరపు వేదాంతం తదితరులు అప్పటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మండలి వెంకటకృష్ణారావు వద్దకు వెళ్లి తమ ప్రాంతంలో పాఠశాలకు స్థలం కేటాయించి పాఠశాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. దీంతో అప్పటి మంత్రి వెంకటకృష్ణారావు చిలకలపూడి, సర్కారుతోటలో నివాస ప్రాంతాల మధ్య సర్వే నెంబరు 357/1లో 28 సెంట్ల స్థలాన్ని పాఠశాల నిమిత్తం కేటాయింపజేసి, అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయించారు. ఈ ఉత్తర్వుల్లో రెండు ప్రాంతాలకు సంబంధించి భవిష్యత్ సామాజిక అవసరాల కోసం ఈ స్థలాన్ని కేటాయించినట్టుగా చూపారు.

1975లోనే ఎయిడెడ్ పాఠశాల ఏర్పాటు

పాఠశాలకు కేటాయించిన స్థలంలో ఆనంద్ అనే వ్యక్తి ఏహెచ్ ఎయిడెడ్ పాఠశాలను 1975లోనే ఏర్పాటు చేశారు. కాలక్రమంలో ఈ పాఠశాలలో ఏడవ తరగతి వరకు తరగతులు నిర్వహించారు. ఈ పాఠశాలకు ఆనంద్ భార్య హెచ్ఎంగా పనిచేసేవారు. వీరికి సంతానం లేరు. ఆనంద్ దంపతులు మరణానంతరం పాఠశాలను నడిపేవారు లేక 15 ఏళ్ల క్రితం మూత పడింది. అప్పటి నుంచి ఈ పాఠశాల స్థలం ఖాళీగానే ఉంటోంది.

దత్తపుత్రుడి దగ్గర కొన్నట్టు పత్రాలు సృష్టించి..

చిలకలపూడి ప్రధాన కూడలిలో సుమారు రూ.5 కోట్ల విలువ చేసే పాఠశాలకు చెందిన స్థలం ఖాళీగా ఉండటంతో అక్రమార్కుల కన్ను పడింది. ఈ స్థలాన్ని ఆక్రమించే కుట్రలో భాగంగా పాఠశాలను నడిపిన ఆనంద్ దంపతులకు దత్తపుత్రుడు మిగతా 6లో..

పాఠశాల స్థలంలో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించాలి

చిలకలపూడి, సర్కారు తోటల్లో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ రెండూ అద్దె భవనాల్లోనే ప్రస్తుతం నడుస్తున్నాయి. వీటిని పాఠశాల స్థలంలో నిర్మించి, కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా చూడాలని స్థానిక పెద్దలు కోరుతున్నారు. తాము చదువుకున్న పాఠశాల స్థలం ప్రభుత్వానికి చెందినదేనని, తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు. ఎవరెవరో వచ్చి ఈ స్థలాన్ని ఆక్రమిస్తే సహించేది లేదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని చిలకలపూడి, సర్కారు తోట వాసులు కోరుతున్నారు.

ఆర్థిక భద్రతకు కట్టుబడి ఉన్నాం -మంత్రి కొల్లు రవీంద్ర
మూడు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌చార్జిల నియామకం
చంద్రయ్య కాలువ రీడింగ్ పెంచాలి ● డీసీ చైర్మన్లు ఏసుబాబు, నానారావు
'బండి' పదవికి వన్నె తెస్తారు
8





రాజధానిలో తుది మెరుగులు దిద్దుకుంటున్న ప్రధాని మోదీ సభా వేదిక ఏర్పాట్లు..

పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు (కింద)





చారిత్రక ఘట్టానికి.. సర్వ సన్నద్ధం

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఎక్కడికక్కడ మెడికల్ క్యాంపులు, తాగు నీరు, మజ్జిగ పాయింట్లు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్

గవర్నర్‌పేట, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : నవ్య రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనుల శంకుస్థాపన చారిత్రక ఘట్టానికి సర్వం సన్నద్ధమైన వేళ ప్రధాన ఘట్టంలో ప్రణాళికల సమర్ధ అమలు ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూం నుంచి మండల, జిల్లా స్థాయి నోడల్ అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్‌లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా కలెక్టర్ వారధి, ప్రకాశం బ్యారేజి, వెస్ట్ బైపాస్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు కార్యక్రమానికి హాజరుకానున్నారని, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వేసవి నేపథ్యంలో ఎక్కడికక్కడ మెడికల్ క్యాంపులు, తాగునీరు, మజ్జిగ పాయింట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి బస్సులోనూ మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు వంటివి అందుబాటులో ఉంటాయని తెలిపారు. అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం సిద్ధం చేసినట్టు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరే బస్సులు వేదిక వద్దకు సరైన సమయానికి చేరుకుని తిరిగి విజయవంతంగా గమ్యస్థానాలకు చేరుకునే విషయంలో రూట్ అధికారులు, జిల్లాస్థాయి, నోడల్ అధికారులు నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. బస్సు పాయింట్లు, రూట్లు, పార్కింగ్ తదితర వాటిపై పూర్తి అవగాహనతో ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.

రాష్ట్రం నలుమూలల నుంచి రాజధానికి..

- మూడువేల బస్సుల్లో తరలిరానున్న ప్రజలు



విజయవాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చే ప్రజల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 3000 ఆర్టీసీ బస్సులను ప్రభుత్వం వినియోగిస్తోంది. వీటిలో సింహభాగం విజయవాడ మీదుగా అమరావతికి చేరుకుంటాయి. కూటమి కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో బస్సులను రాష్ట్రంలోని అన్ని డిపోల నుంచి సిద్ధం చేశారు. కృష్ణా జిల్లా నుంచి 150, ఎన్టీఆర్ జిల్లా నుంచి 150 బస్సులు అమరావతికి నడుపుతున్నారు. గుంటూరు డిపోనుంచి మొత్తం 190 బస్సులు వివిధ జిల్లాల ప్రజలను రాజధానికి తీసుకువస్తాయి. విజయవాడ మీదుగా అమరావతికి శ్రీకాకుళం నుంచి 40, పార్వతీపురం నుంచి 40, విజయనగరం 40, విశాఖపట్నం 120, అనకాపల్లి 60, కాకినాడ 80, తూర్పుగోదావరి 110, పశ్చిమ గోదావరి 115, ఏలూరు 105, ఎన్టీఆర్ 150, గుంటూరు 150, బాపట్ల 90, ప్రకాశం 90, తిరుపతి 120, చిత్తూరు 130, అన్నమయ్య 135, అనంతపురం 125, శ్రీ సత్యసాయిజిల్లాకి 105 బస్సులు వెళ్లనున్నాయి. పల్నాడు డిపో నుంచి పల్నాడు జిల్లాలో 180, ప్రకాశం 70, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు 230, వైఎస్సార్ 100, నంద్యాల 115, కర్నూలుకు 105 చొప్పున బస్సులు నడపనున్నట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

1000 ప్రైవేటు బస్సులు

బస్‌స్టేషన్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు ఎన్టీఆర్ జిల్లా నుంచి మొత్తం 1100 బస్సులు వెళ్లనున్నట్టు జిల్లా ప్రజా రవాణ శాఖ అధికారి వై.ఏసుదానం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోల నుంచి 100 బస్సులు, జిల్లా వ్యాప్తంగా 1000 ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టారు. ప్రధాని సభకు వెళ్లే బస్సులపై ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ప్రయాణికులు సహకరించాలని కోరారు.

విజయవాడ - కాజిపేట మూడో లైన్ అందుబాటులోకి..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల మధ్యన అత్యంత ప్రధానమైన విజయవాడ-కాజీపేట సెక్షన్‌లో కీలకమైన న్యూవెస్ట్ బ్లాక్ హట్ క్యాబిన్ నుంచి విజయవాడ వరకు పూర్తయిన మూడో లైన్‌కు శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభోత్సవం చేయనున్నారు. ప్రధాని ప్రారంభోత్సవం చేస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ గురువారం ఈ మార్గాన్ని పరిశీలించారు. 2012-13లో రూ.1,952 కోట్ల వ్యయంతో ప్రాజెక్టును చేపట్టారు. ఏపీలో 35 కిలోమీటర్లు, తెలంగాణాలో 184 కిలోమీటర్ల చొప్పున రైల్వేలైన్ ఉంటుంది. ఏపీ విషయానికి వస్తే 35 కిలోమీటర్లలో గంగినేని - న్యూ వెస్ట్‌బ్లాక్ హట్ క్యాబిన్ మధ్యన 30 కిలోమీటర్ల మేర మూడవ లైన్, విద్యుదీకరణ పనులు 2022- 23 సంవత్సరంలో పూర్తయింది. న్యూవెస్ట్ బ్లాక్ హట్ క్యాబిన్ నుంచి విజయవాడ వరకు రూ.70 కోట్ల వ్యయంతో 5 కిలోమీటర్ల మేర మూడో లైన్ పనులు పూర్తయ్యాయి.

కొన్ని ప్రత్యేక రైళ్లు రద్దు

రైల్వేస్టేషన్ : నిర్వహణ కారణాల దృష్ట్యా గతంలో ప్రకటించిన వేసవి రైళ్లలో చర్లపల్లి-తిరుపతి, ఖాజీపేట-తిరుపతి రైళ్లను రద్దు చేస్తున్నట్టు విజయవాడ డివిజన్ పీఆర్వో నుస్రత్ ఎం మండ్రూపకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 07257, 07258 తిరుపతి - చరపల్లి మధ్య నడిచే ఈ రైళ్లను తాజాగా రద్దు చేశారు. 07253, 07254 ఖాజీపేట-తిరుపతి మధ్య నడిచే రైళ్లను నిర్వహణ కారణాల దృష్ట్యారద్దు చేసినట్టు పేర్కొన్నారు.

- తెనాలి స్టేషన్ యార్డులో పనులు జరుగుతున్న సందర్భంగా పలు ప్యాసింజర్ రైళ్లను రీ షెడ్యూల్ చేశారు. 67249 గుంటూరు - రేపల్లె, 67250 రేపల్లె - గుంటూరు, 67223 గుంటూరు రేపల్లె, 67224 రేపల్లె - తెనాలి, 67231 తెనాలి - రేపల్లె, 67232 రేపల్లె - తెనాలి, 67233 తెనాలి - రేపల్లె, 67234 రేపల్లె - గుంటూరు, 67221 విజయవాడ - తెనాలి పలు రైళ్లను ఈనెల 4వ తేదీ వరకు రద్దు చేశారు. ఇదే తేదీన 17645 సికింద్రాబాద్ - రేపల్లె రైలును 60 నిమిషాల మేరకు రీ షెడ్యూల్ చేశారు.

జయహో.. అమరావతి

- సాంస్కృతికోత్సవానికి రంగం సిద్ధం
- నలుమూలల నుంచి కళాకారులకు ఆహ్వానం
- ఆహూతులకు అపరిమిత సాంస్కృతికానందం





(ఆంధ్రజ్యోతి, కల్చరల్) : అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన సభ సందర్భంగా సాంస్కృతికోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచే రాష్ట్రం నలుమూలల నుంచి అమరావతికి తరలివచ్చే అవకాశం ఉండటంతో.. ప్రజలకు మంచి సాసంస్కృతికానందాన్ని పంచేందుకు ఆ శాఖ సిద్ధమైంది. ఒళ్లు గగుర్పొడిపించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాల నుంచి ప్రముఖ కళాకారులు, నృత్య బృందాలు, గాయకులు, హాస్యనటులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు రావాల్సిందిగా సాంస్కృతిక శాఖ ఆహ్వానం పలికింది. సాంస్కృతికోత్సవంలో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనల్లో శ్రీ పసుమర్తి శ్రీనివాస శర్మ బృందం 'శ్రీ విఘ్నరాజం భజే', 'చెక్కర కలిపిన', 'మయూర నృత్యం, శ్రీ ఆనంద్ బృందం నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించనున్నారు. డాక్టర్ శ్రీ చింతా రవి బాలకృష్ణ బృందం 'జయహో అమరావతి' ప్రదర్శన, భగవతుల సౌమ్య బృందం 'అజరమరమైనది అమరావతి' నృత్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకోనున్నారు. సాంస్కృతిక శాఖ మాజీ యువ రాయబారి అంబిక నృత్య బృందం ఆంధ్రప్రదేశ్ థీమ్ సాంగ్, 'వందేమాతరం', 'ఫ్యూజన్ తిల్లానా'లతో సంగిత నృత్య సమ్మేళనాన్ని సమర్పించనున్నారు. సంగిత విభాగంలో శ్రీ రాజేశ్, రమణ బృందం ప్రత్యేకంగా రూపొందించిన పాటలతో సందడి చేయనున్నారు. ఉత్సాహభరిత గితాలు ఆలపించనున్నారు. వీటితో పాటు జానపద నృత్య బృందాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా ఉండనున్నాయని సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు తెలిపారు.

ప్రధాని సభకు భారీ బందోబస్తు

గన్నవరం : ప్రధాని నరేంద్ర మోదీ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. గన్నవరం విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో భద్రతా దళాలు గట్టి నిఘా పెట్టారు. ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 1100 మంది కానిస్టేబుళ్లు, రెండు ఆక్టోపస్ టీమ్‌లు, రెండు గ్రేహౌండ్స్, 6 స్పెషల్ పార్టీలు, 8 మంది అడిషనల్ ఎస్పీలు, 20 మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు, 80మంది ఎస్సైలు బందోబస్తులో పాల్గొంటున్నారు. ఐజీ అశోక్‌కుమార్ విమానాశ్రయంలో సమావేశం నిర్వహించి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఐజీ రవిప్రకాష్, ఎస్పీలు ఆర్.గంగాధర్‌రావు, బిందు మాధవ్, అద్నాన్ నయీమ్ అస్మీ, డీఎస్పీలు చలసాని శ్రీనివాసరావు, మురళీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న ఐజీ రవి ప్రకాష్

నేటి ఉదయం నుంచే ట్రాఫిక్ ఆంక్షలు..

- ఇన్‌చార్జ్ కమిషనర్ సర్వశ్రేష్ట త్రిపాఠి

గుణదల, మే 1 (ఆంధ్రజ్యోతి) : వెలగపూడిలో అమరావతి రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ రానున్న సందర్భంగా శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ పోలీస్ కమిషనర్ సర్వశ్రేష్ట త్రిపాఠి తెలిపారు. ప్రధాని రాకను పురస్కరించుకుని నగరంలో వీఐపీలు, వీవీఐపీల తాకిడి ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో పలు స్టార్ హోటళ్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. వీవీఐపీ, వీఐపీలు, ప్రముఖులు నోవాటల్ నుంచి మహానాడు జంక్షన్, రమేష్ హాస్పటల్ జంక్షన్ బెంజిసర్కిల్ నుంచి ఎంజీరోడ్డు, ప్రకాశం బ్యారేజీ మీదుగా సభా ప్రాంగణానికి చేరుకోవాల్సి ఉంటుందన్నారు.

భారీ వాహనాలు, లారీల మళ్లింపు

శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు గుంటూరు నుంచి విశాఖపట్నం వైపునకు వెళ్లే భారీ,మధ్యతరహా వాహనాలు బుడంపాడు క్రాస్‌నుంచి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు, పెనుమూడి బ్రిడ్జి, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్‌జంక్షన్ మీదుగా వెళ్లాలి.

- విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే భారీ వాహనాలు హనుమాన్ జంక్షన్ నుంచి గుడివాడ, పామర్రు, అవనిగడ్డ, రేపల్లె, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా వెళ్లాలి.
- చెన్నై నుంచి విశాఖపట్నం వెళ్లే భారీ వాహనాలు త్రోవగుంట నుంచి చీరాల, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, ప్రామర్రు, గుడివాడ, హనుమాన్‌జంక్షన్ మీదుగా వెళ్లాలి.
- చెన్నై నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే భారీ వాహనాలు మేదరమెట్ల నుంచి అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, దామచర్ల, మిర్యాలగూడ, నార్కెట్‌పల్లి మీదుగా వెళ్లాలి.
- ఏలూరు వైపు నుంచి వచ్చే వాహనాలు చిన్న అవుటుపల్లి వద్ద పశ్చిమ బైపాస్ మీదుగా ముస్తాబాద, సున్న బైపాస్‌మీదుగా వచ్చి ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా కండ్రిక జంక్షన్, పైపులరోడ్డు, వై.వి.రావు ఎస్టేట్ పాముల కాలువ వద్ద వెస్ట్ బైపాస్ సర్వీస్ మీదుగా నల్లకుంట అండర్‌పాస్ బ్రిడ్జి, కృష్ణా నది ఐకానిక్ మీదుగా వెలగపూడి సభా ప్రాంగణానికి మళ్లించడం జరిగింది.
- కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి వైపు నుంచి వచ్చే బస్సులు వాహనాలు బందర్‌రోడ్డుపై బెంజిసర్కిల్, అక్కడ నుంచి స్క్రూబ్రిడ్జి, వారధి మీదుగా ఎన్ఆర్ఐ వరకు వెళ్లి ఎరుబాలెం మీదుగా సభా ప్రాంగణానికి చేరుకుని వాహనాలను పార్కింగ్ -1లో పార్కింగ్ చేసుకోవాలి.

జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, తిరువూరు నియోజకవర్గాల నుంచి ఇబ్రహీంపట్నం రింగ్, వెస్ట్ బైపాస్ వంతెన మీదుగా కృష్ణానది ఐకానిక్ ఎక్కి వెలగపూడి సభావేదిక వద్దకు చేరుకోవాలి. వాహనాలను పార్కింగ్-6లో పార్క్ చేసుకోవాల్సి ఉంటుంది.

- ఎన్టీఆర్ జిల్లా అర్బన్ నుంచి వచ్చే వాహనాలు ప్రకారం బెంజిసర్కిల్, స్క్రూబ్రిడ్జి మీదుగా తేడేపల్లి మంగళగిరి, ఎన్ఆర్ఐ, ఎరుబాలెం మీదుగా సభా ప్రాంగణానికి చేరుకుని పార్కింగ్-1లో వాహనాలు పార్క్ చేసుకోవాలి.
- విశాఖపట్నం నుంచి వచ్చే భారీ వాహనాలు పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద, హైదరాబాద్ నుంచి వచ్చే భారీ వాహనాలను ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ వద్ద నిలిపివేయాల్సి ఉంటుంది.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యార్లగడ్డ చిత్రంలో హోంమంత్రి అనిత

ప్రధాని సభకు తరలిరండి

- హోం మంత్రి అనిత, ఎమ్మెల్యే యార్లగడ్డ

గుణదల, మే 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని మోదీ రానున్న సందర్భంగా బహిరంగ సభకు గన్నవరం నియోజకవర్గం నుంచి లక్షలాదిగా తరలిరావాలని హోంమంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ప్రధాని సభ విజయవంతానికి కూటమి నేతలతో సమీక్షా సమావేశం నిడమానూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సభకు రాష్ట్ర నలుమూలల నుంచి 5లక్షలకు పైబడి తరలిరానున్నట్టు తెలిపారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. అభివృద్ధికి పట్టంగడుతున్న చంద్రబాబును చూసి అందరి దృష్టి అమరావతిపైనే ఉందని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ ఛైర్మన్ వద్రాణం హరిబాబు నాయుడు, గొడ్డళ్ల చినరామారావు, ఆళ్ల గోపాలకృష్ణ, పాదిలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మెగా నగరం అవసరం

- ఏపీ చాంబర్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు

విజయవాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక వృద్ధి, రాష్ట్ర ఆదాయం, వేగంగా అభివృద్ధి చెందాలంటే ఒక మెగా నగరం అవసరమని ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజధాని పనుల పునఃప్రారంభాన్ని ఆయన స్వాగతించారు. అమరావతి నిర్మాణానికి అంకితభావంతో కృషిచేసిన ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు సంస్థ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక లోటుకు ప్రధాన కారణం వ్యవసాయం, అనుబంధరంగాలపై అధిక శాతం ఆధారపడటమేనని, ఇవి ప్రత్యక్షంగా, పరోక్షంగా 62శాతం జనాభాకు ఉపాధి కల్పిస్తున్నాయని ఆయన వివరించారు. దేశంలో ప్రధాన నగరాల ద్వారా మాత్రమే మూడింట రెండొంతులు ఆర్థికవృద్ధిని చేకూర్చుతున్నాయని తెలిపారు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ కోసం యూకేకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ పోస్టర్ అండ్ పార్టనర్స్ ఇప్పటికే మాస్టర్ ప్లాన్ రూపొందించిందని, రాజధాని ప్రపంచంలోనే అత్యంత అందమైన నగరాల్లో ఒకటిగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్మికుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి సవిత

ఇబ్రహీంపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి) : కార్మికుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం, కాంట్రాక్ట్ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మేడే వేడుకల్లో ఆమె మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో వారు పాల్గొన్నారు. అనంతరం టీఎన్‌వీఎస్‌కే, టీఎన్‌వీకేఎస్ నేతలు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ, మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినోత్సవమన్నారు. రాజధాని నిర్మాణంతో ఎంతోమంది కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. శుక్రవారం అమరావతి పునర్నిర్మాణ సభకు కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

అభద్రతాభావంతోనే చట్టం!

- రాజధాని విషయంలో వైసీపీ అరాచకాలు
- కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

విజయవాడ, మే1 (ఆంధ్రజ్యోతి) : అభద్రతా భావం వల్లే రాజధాని విషయంలో పార్లమెంటులో చట్టం చేయాలని రైతులు కోరుతున్నారని, దీనికి కారణం వైసీపీ దుర్మార్గాలేనని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఆరోపించారు. గతంలో ఏ విభజిత రాష్ట్రానికి ఇలా రాజధాని విషయంలో పార్లమెంటులో చట్టం చేయలేదని స్పష్టం చేశారు. రాజధాని ఉద్యమంలో బీజేపీ కూడా భాగమేనని, అవసరమైతే రైతుల కోరికమేరకు పార్లమెంటులో చట్టం తెచ్చే ఆలోచన చేస్తామని ఆయన అన్నారు. బీజేపీ ఎప్పుడూ రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రాభివృద్ధిలో భాగంగా సుమారు రూ.3 లక్షల కోట్ల నిధులు మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. 2029 నాటికి ఎన్డీఏ కూటమి అమరావతికి ఒక రూపు తీసుకొస్తుందని, అందులో ఎలాటి అనుమానం లేదని ధీమా వ్యక్తం చేశారు.

రూ.5 కోట్ల పాఠశాల స్థలం కబ్జా..!

(5వ పేజీ తరువాయి)

ఉన్నాడనే అంశాన్ని వ్యూహాత్మకంగా తెరపైకి తెచ్చారు. అతని నుంచి పాఠశాల స్థలాన్ని తాము కొనుగోలు చేసినట్టుగా తప్పుడు పత్రాలు సృష్టించారు. ఈ పత్రాల ఆధారంగా ఇటీవల ఈ 28 సెంట్ల భూమిని తమ పేరున గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారు. చిలకలపూడి ప్రధాన కూడలిలో కోట్ల రూపాయల విలువైన స్థలం ఇప్పటికిప్పుడు ఆక్రమించేస్తే స్థానికుల నుంచి వ్యతిరేకత వస్తుందని గ్రహించి, స్థానిక పెద్దల వద్దకు వెళ్లి ఈ స్థలం తాము కొనుగోలు చేశామని, మీరు సహకరిస్తే అందులో భవనం నిర్మాణం చేసుకుంటామనే ప్రతిపాదన పెట్టారు. ఈ పాఠశాలలో చదివిన వారు ఈ ప్రతిపాదనతో అవాక్కయ్యారు. గతంలో ప్రభుత్వం పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని ఎవరు విక్రయించారు.. ఎంత మంది కొనుగోలు చేశారు... అంశంపై కూపీ లాగారు. దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో అక్రమార్కులు ఈ స్థలాన్ని దక్కించుకునేందుకు కీలక ప్రజాప్రతినిధుల పీఏలు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. ఒక ద్వితీయ శ్రేణి నాయకుడికి పెద్ద మొత్తంలో నగదు ముట్టచెప్పి పాఠశాల స్థలం ఆక్రమణకు సహకరించాలని కోరినట్టు స్థానికులు చెప్పుకుంటున్నారు.

వైసీపీ హయాంలో రామాలయం, మసీదు స్థలాలు కబ్జా!

ఈ స్థలానికి సమీపంలోనే రాములవారి గుడికి 25 సెంట్ల భూమి ఉంది. ఇందులో సగం స్థలంలో గుడి ఉండగా, తూర్పు వైపున మిగిలిన స్థలాన్ని వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక వైసీపీకి చెందిన వారు ఆక్రమించేశారు. ఆ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించారు. గుడి స్థలాన్ని వైసీపీ నాయకులు ఆక్రమించేసిన అంశాన్ని అప్పట్లో 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తేవడంతో ఈ స్థలం ఎవరికీ విక్రయించకుండా నేటికీ అలానే ఉంది. సర్కారు తోటలోని మసీదు స్థలాన్ని ఆక్రమించేసిన వైసీపీ నాయకులు ప్లాట్‌లుగా విభజించి విక్రయాలు జరిపారు. ఈ స్థలం ఆక్రమణలపై గతంలో స్థానికులు రెవెన్యూ, మునిసిపల్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినా, అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులు ఈ ఆక్రమణల అంశాన్ని మరుగున పెట్టేశారు. రాములవారి గుడి, మసీదు స్థలాలను ఆక్రమించిన వారితో పాటు మరికొందరు కలసి ప్రస్తుతం పాఠశాల స్థలాన్ని దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని స్థానికులు అంటున్నారు.

ఉద్యోగాలకు బేరం!


(5వ పేజీ తరువాయి)

దరఖాస్తుదారులకు చూపిస్తూ డబ్బులు గుంజుతున్నట్టు తెలిసింది. ఒక్కో పోస్టుకు రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు బేరాలు మాట్లాడుతున్నట్టు సమాచారం. బందరు మూడవ డివిజన్‌కు చెందిన ఒక అధికార పార్టీ యువ నాయకుడు ఈ తరహాలో అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇతని ఆగడాలను ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర వద్దకు కొందరు తీసుకుని వెళ్లినట్టు సమాచారం.

డీసీహెచ్‌ఎస్‌కు ఆకాశరామన్న ఉత్తరాలు

రాజకీయ దళారుల బేరాలపై డీసీహెచ్‌ఎస్ ఏ.వి.శేషుకుమార్‌కు పలువురు అభ్యర్థులు ఆకాశరామన్న ఉత్తరాలు రాశారు. ఉద్యోగాలిప్పిస్తామంటూ దళారులు డబ్బులు వసూలు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. డీసీహెచ్‌ఎస్ కార్యాలయంలో పనిచేసే గుమస్తాలు కూడా ఉద్యోగాలిప్పిస్తాం.. ఎంత డబ్బు ఇస్తారని అడుగుతున్నారని తెలిపారు. అర్హులైన తమకు న్యాయం చేయాలని కోరారు.

దళారుల మాటలు నమ్మవద్దు



పలువురు అభ్యర్థుల నుంచి ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చిన మాట వాస్తవమే. కొందరు అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు కూడా జత చేశారు. 33 పోస్టులకు 738 మంది దరఖాస్తు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం మెరిట్, అనుభవం, రోస్టర్‌ను పాటిస్తూ వెబ్‌సైట్‌లో సీనియారిటీ లిస్టు పొందుపరిచాం. ఏమైనా అభ్యంతరాలుంటే నేరుగా కార్యాలయానికి వచ్చి చెప్పుకోవచ్చు. దళారుల మాటలు నమ్మవద్దు. ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి. మెరిట్ జాబితాను అనుసరించి కలెక్టర్ అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. అయితే ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సుల పోస్టులను ప్రభుత్వమే నేరుగా భర్తీ చేస్తుంది.

- ఏ.వి.శేషుకుమార్, డీసీహెచ్‌ఎస్, మచిలీపట్నం

పునఃసంకల్పం

(5వ పేజీ తరువాయి)

పోలీసుల కమాండ్ కంట్రోల్ రూమ్ ఉంటుంది.

భారీగా బారికేడ్లు

రాష్ట్ర నలుమూలల నుంచి కూటమి కార్యకర్తలు, ప్రజలు, అమరావతి రైతులు భారీ సంఖ్యలో అమరావతికి వచ్చే అవకాశం ఉండటంతో భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలను సభా ప్రాంగణంలోకి ఓ పద్ధతి ప్రకారం పంపించేలా ఏర్పాట్లు చేశారు. దాదాపు 5 లక్షలకు పైగా ప్రజలు తరలివస్తారన్న అంచనాలు ఉండటంతో తొక్కిసలాట జరగకుండా ఉండేందుకు, ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు బారికేడ్లతో ప్రజలను మళ్లిస్తారు. ఏ గ్యాలరీలోకి వెళ్లాల్సిన వారు ఆ గ్యాలరీలోకి వెళ్లేలా చూస్తారు. ఎండల నేపథ్యంలో ఎవరికి ఏ ఇబ్బంది కలగకుండా ఓ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. సభాస్థలికి వచ్చే కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు పారిశ్రామిక ప్రముఖులు, అతిథులు, అధికారులు విశ్రాంతి తీసుకోవడానికి ప్రత్యేక గదులు సిద్ధం చేశారు.

భోజనాలకు పక్కా ఏర్పాట్లు

సభకు వచ్చే కార్యకర్తలు, ప్రజలు, రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా మధ్యాహ్నం, సాయంత్ర భోజనం, తాగునీరు సిద్ధం చేస్తున్నారు. ఎక్కడికక్కడ ఈ-టాయిలెట్స్ కూడా అందుబాటులో ఉంచారు.

ప్రత్యామ్నాయ రోడ్లు.. పార్కింగ్ ప్రాంతాలు

వివిధ ప్రాంతాల నుంచి ప్రధాన రహదారికి చేరుకునే ముందు వరకు రోడ్లు వెడల్పు తక్కువగా ఉండటం వల్ల ప్రత్యామ్నాయ రోడ్లు నిర్మించారు. అన్ని జిల్లాల నుంచి కార్యకర్తలు వచ్చే అవకాశం ఉండటంతో రద్దీ, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సభా ప్రాంగణానికి, పార్కింగ్ స్థలానికి మధ్య సుమారు 300 మీటర్ల దూరం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. వాహనాలు పార్కింగ్ చేసి నేరుగా సభా ప్రాంగణానికి చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యలో అక్కడక్కడ టెంట్లు వేశారు. మంచినీటి సదుపాయం కల్పించారు. పార్కింగ్ నుంచి సభకు రావడానికి మధ్యలో ఏ చిన్న పొరపాటు జరగకుండా రోడ్డుకు ఇరువైపులా అధికారులు, పోలీసులతో పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

సందడే సందడి

30కి పైగా ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు గురువారం రాజధాని వచ్చారు. అలాగే, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వస్తున్న వారితో అమరావతి కళకళలాడుతోంది. విజయవాడ నుంచి అమరావతికి వెళ్లే దారులన్నీ స్వాగత ఫ్లెక్సీలు, కూటమి జెండాలతో దర్శనమిస్తున్నాయి.


అద్వితీయం

(5వ పేజీ తరువాయి)

పడుతున్నాయి. దీనిని 14 వరసలుగా అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు వస్తే ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని కంకిపాడు, పెనమలూరు, గన్నవరం, ఆగిరిపల్లి, మైలవరం, నందిగామ వంటి ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయి.

వ్యాపార కార్యకలాపాలు విస్తృతం

అమరావతి పునర్నిర్మాణ పనులతో ఐదేళ్లుగా స్తబ్దుగా ఉన్న వ్యాపారకలాపాలు మళ్లీ ఊపందుకోనున్నాయి. నిర్మాణరంగం పతాక స్థాయిలో జరగటం వల్ల మెటీరియల్ కొనుగోళ్లు విస్తృతంగా జరుగుతున్నాయి.



రోదిస్తున్న తల్లిదండ్రులు, ఇన్‌సెట్లో వెంపాటి మధుమిత (ఫైల్‌ఫొటో)

యూట్యూబర్ అనుమానాస్పద మృతి

విస్సన్నపేట, మే 1 (ఆంధ్రజ్యోతి) : తెల్లదేవరపల్లి దళితవాడలో యూట్యూబర్ వెంపాటి మధుమిత (24) ఉరివేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. తిరువూరు నివాసి వెంపాటి పాపారావు-లావణ్యల కుమార్తె మధుమిత హైదరాబాద్‌లో ఉంటూ ఇటీవల అమ్మమ్మ ఊరైన తెల్లదేవరపల్లికి వచ్చింది. గురువారం ఇంట్లో ఉరివేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. తమ కుమార్తె మృతికి తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన బొల్లిపోగుప్రతాప్ అతడి కుటుంబసభ్యులే కారణమని మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.ఒక్కగానొక్క కుమార్తె మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 460

ప్రధాని మోదీ సభకు 69 బస్సులు

హనుమాన్‌జంక్షన్, మే 1(ఆంధ్రజ్యోతి) : రాజధాని అమరావతిలో శుక్రవారం జరిగే ప్రధాని మోదీ పాల్గొనే అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన సభకు బాపులపాడు మండలం నుండి 69 బస్సులను ఏర్పాటు చేసినట్లు టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బాలాజీ పర్యవేక్షణలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు తరలి వెళ్లడానికి వాహనాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి తరలి వస్తున్న ప్రజలకు అంపాపురం వద్ద ఆహార పొట్లాలు పంపిణీ చేస్తామన్నారు. కేటాయించిన బస్సుల్లో ఆయా గ్రామాల ప్రజలు, అభిమానులు అమరావతికి తరలిరావాలని రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు

శ్రమను గుర్తిద్దాం...కష్టాన్ని గౌరవిద్దాం

• మే డే వేడుకల్లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్



తాడిగడప మేడే వేడుకల్లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, అనుమోలు ప్రభాకర్

పెనమలూరు, మే 1 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో వివిధ రంగాల కార్మికుల శ్రమను గుర్తించి వారికి సముచిత గౌరవం, శ్రమకు తగ్గ వేతనాలను, సౌకర్యాలను కల్పించడంలో వారి వెంటే ఉంటామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మేడే సందర్భంగా తాడిగడప సెం టర్లో టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జరిగిన కార్మికదినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల వినోదం, మిగిలిన ఎనిమిది గంటల నిద్ర నినాదంతో ప్రపంచ కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించి తెచ్చుకున్న హక్కును ప్రజలందరూ గౌరవించాలన్నారు. మదర్ థెరెసా ఆటోనగర్ స్టాండు వద్ద టీఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరించారు. కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, తుమ్మల రాంకుమార్, నర్రాచంటి, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొసరాజు మల్లేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు కొండవీటి శివయ్య, మువ్వల జోజి, కొసరాజు శివ అప్పారావు, ఆరేపల్లి గోపి, రాము, చిమిరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో

మండలం వ్యాప్తంగా, తాడిగడప మునిసిపాలిటీలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీపీఐ ఆధ్వర్యంలో యనమలకుదురు అంబేడ్కర్ కూడలి వద్ద ఎర్ర జెండాను పార్టీ కార్యదర్శి ఇజ్రాయిల్ ఎగురవేశారు. నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, లంక దుర్గారావు, కే శేషగిరిరావు, కే కోటేశ్వరరావు, కనక మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో.....

సీపీఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పార్టీ కార్యదర్శి షేక్ కాశిం కార్మిక పతాకలు ఆవిష్కరించి మేడే విశిష్టతను వివరించారు. ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నా యకులు, ఆటో యూనియన్ నాయకులు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, షేక్ మస్తాన్‌వలి, షేక్ ఇబ్రహీం, మాధవరావు, షేక్‌బాబు, షేక్‌బాబు, వలీబీ, పల్లా చినపాపారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాపాడుకుందాం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: అనేక పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను మేడే స్ఫూర్తితో కాపాడుకుందామని సీపీఎం మం డల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు అన్నారు. వీరవల్లిలో సీఐటీయు ఆధ్వర్యంలో, బండారుగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. వీరవల్లిలో బేతా శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. బండారుగూడెంలో సీపీఎం నాయకుడు బర్రె లెనిన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్స్ యూనియన్ నాయకుడు కలతోటి ధనుంజయ కార్మిక పతాకాన్ని అవిష్కరించారు. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడి కార్మికహక్కులను సాధించిన అమరవీరులకు నివాళులర్పించారు. కె.రాజు, మాణిక్యం, లేయమ్మ పాల్గొన్నారు.

ఐక్యతకు నిదర్శనం మేడే

గన్నవరం : ఐక్యతకు నిదర్శనం మేడే అని సీఐటీయు జిల్లా నాయకుడు కళ్లం వెంకటేశ్వరరావు అన్నారు. సీఐటీయు కార్యాలయంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సూరంపల్లి, దావాజీగూడెం, ముస్తాబాద, బుద్ధవరం గ్రామాల్లో మేడే వేడుకలు నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, ఆవుటపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో..

ఉయ్యూరు : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఉయ్యూ రు సెంటర్‌లో అరుణపతాకాలతో ప్రదర్శన నిర్వహించి ఐక్యత చాటారు. సీఐటీయూ కార్యాలయం వద్ద అరుణ పతాకం ఎగురవేసి మేడే వర్ధిల్లాలని నినాదాలు చేశారు సీఐటీయూ సీనియర్ నాయకుడు రత్నం భాస్కరరావు, రైతు సంఘం నాయకుడు కోసూరి శివనాగేంద్రం, సీపీఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్, ఐద్వా నాయకురాలు బి.కీర్తి తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడులో..

కంకిపాడు : పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సీపీఎం రాష్ట్ర నేత ఎం. హరిబాబు అన్నారు. మేడే వేడుకల్లో భాగంగా పార్టీ కార్యాలయం వద్ద కార్మిక పతాకాన్ని జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు ఎగురవేశారు. మండలంలోని కంకిపాడుతో పాటు ప్రొద్దుటూరు, గొడవర్రు, మద్దూరు, కోలవెన్ను గ్రామాల్లో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాన్ మోజేష్, ఈడా కోటేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు, గద్దె సాంబయ్య, కలపాల మురళి, టి. నరేష్, వి. శివశంకర్, జి. కుమారి, సిహెచ్ శ్రీహరి, ఎం. చంటి, తదితరులు పాల్గొన్నారు.

మే 20 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

హనుమాన్‌జంక్షన్ : మే 20 న ఆలిండియా కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ బాపులపాడు మండల అధ్యక్షుడు బేత శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జంక్షన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో పలు రంగాల కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో సీపీఎం పతాకాన్ని జే.ఏసుపాదం ఆవిష్కరించారు. ఎంజీనగర్‌లో అబ్దుల్ బారి మేడే వేడుక నిర్వహించారు. సీఐటీయూ, సీపీఎం నాయకులు నల్లి ఆంజనేయులు, రాజనాల సురేష్,తోట సాంబశివరావు, వడ్డి గిరి,వంగపండు రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు. నూజివీడు రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ ముఠా కార్మికులు మేడే వేడుకను నిర్వహించారు. నూజివీడు రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏపీఈఈ యూనియన్ (1104) గుడివాడ డివిజన్ కార్యదర్శి తొమ్మండ్రు మోహన్‌రావు నాయకత్వంలో బాపులపాడు మండల అదనపు కార్యదర్శి నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జెండాను అవిష్కరించి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. లైన్‌మెన్‌లు, ఏఎల్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు : కార్మికుల శ్రమదోపిడీ చేసే దిశగా కొనసాగుతున్న ప్రభుత్వ విధానాలను కార్మికులంతా ఏకమై తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు టీవీ లక్ష్మణస్వామి పిలుపునిచ్చారు. మేడే వేడుకలను మండలవ్యాప్తంగా కార్మిక సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఆత్కూరులో సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అమరవీరుడు కామ్రేడ్ అన్నే రామారావు స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించి ఆయనకు నివాళులర్పించారు. గ్రామపార్టీ నాయకులు వెంకటరత్నం, వీరరాఘవులు, అట్లూరి సాంబశివరావు,పాల్గొన్నారు.



ఉయ్యూరులో ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నేతలు

మాతృభాష పరిరక్షణ బాధ్యత అందరిదీ

గుణదల, మే 1(ఆంధ్రజ్యోతి) : మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. నిడమానూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన వేములపల్లి ఉమామహేశ్వరరావు(బోసు) తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన తెలుగుతల్లి విగ్రహాన్ని యార్లగడ్డ వెంకట్రావు ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు భాష మాట్లాడేవారందరికీ తెలుగు తల్లి అమ్మలాంటిది అని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలుగు తల్లి ఆత్మ క్షోభించిందన్నారు. విదేశీయులు సైతం మెచ్చుకున్న తెలుగు భాష ప్రస్తుతం కనుమరుగయ్యే పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత నిధులతో తెలుగుతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన బోసును యార్లగడ్డ వెంకట్రావు అభినందించారు. విభిన్న అంశాల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులను యార్లగడ్డ అభినందించి సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రమాదేవి, టిడిపి నాయకులు కోనేరు సందీప్, బండి నాని, సర్నాల బాలాజి, గూడవల్లి నరసయ్య, నాని పాల్గొన్నారు.



తెలుగు తల్లివిగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరాన్ని తీర్చిదిద్దేందుకే ఆక్రమణల తొలగింపు

గన్నవరం, మే 30 (ఆంధ్రజ్యోతి) : గన్నవరంలోని గాంధీబొమ్మ, మూడు బొమ్మల సెంటర్‌లలో తొలగించిన ఆక్రమణలను తహసీల్దారు కె.వి. శివయ్య గురువారం పరిశీ లించారు. గన్నవరం గ్రామాన్ని మోడల్ పంచాయ తీగా తీర్చిదిద్దేందుకు, పచ్చని మొక్కలతో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారన్నారు. అభివృద్ధి చర్యల్లో భాగంగా ఆక్రమణలు తొలగించామన్నారు. గతంలో రోడ్డు 50 అడుగులు మాత్రమే ఉండేదని, ఇప్పుడు వంద అడుగులు వెడల్పు చేయటం జరిగిందన్నారు. ట్రాఫిక్ సమస్య ఉండ దన్నారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద మహాత్మా గాంధీ నూతన కాంస్య విగ్రహాన్ని అధునాతన రూపకల్పనతో, సాంస్కృతిక ప్రాధాన్యతతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను సంబంధిత రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో తహసీల్దార్ కార్యాలయం జంక్షన్ వద్ద రోడ్డు మధ్య పునఃస్థాపన చేయాలని నిర్ణయించారని తెలిపారు.



తొలగించిన ఆక్రమణలను పరిశీలిస్తున్న తహసీల్దారు కేవీ శివయ్య

పుస్తక పఠనంతోనే భాషా పరిజ్ఞానం



బాపులపాడు గ్రంథాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

హనుమాన్‌జంక్షన్ రూరల్, మే 1(ఆంధ్రజ్యోతి) : భాషలోని పదాలను, వాక్యాలను నేర్చుకోవడానికి గ్రంథాలయాల్లోని పుస్తక పఠనంతో భాషా పరిజ్ఞానం పెంపొందుతుందని గ్రంథాయలాధికారులు స్వర్ణలతాదేవి, సుబ్రహ్మణ్యేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. వీరవల్లి, కానుమోలు గ్రంథాలయాల్లో గురువారం వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా ఇండోర్ ఆటలపోటీలు నిర్వహించారు. పుస్తక సమీక్ష నిర్వహించారు. కానుమోలు గ్రంథాలయాధికారి జె. సుబ్రహ్మణ్యేశ్వరరావు పర్యవేక్షణలో విద్యార్థులకు క్యారమ్స్, చెస్, లూడో ఆటలపోటీలు నిర్వహించారు. వీరవల్లి గ్రంథాలయాధికారి పి.స్వర్ణలతాదేవి పర్యవేక్షణలో కథల పుస్తకాలు చదివించి వాటిపై సమీక్ష నిర్వహించారు. దీని వల్ల భాషపై పట్టు సాధిస్తూ భావవ్యక్తీకరణ సాధ్యమవుతుందన్నారు.



క్యారమ్స్ పోటీలు నిర్వహిస్తున్న గ్రంథాలయాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు

గ్రంథాలయాల్లో ఇండోర్ గేమ్స్ శిక్షణ

హనుమాన్‌జంక్షన్ : గ్రంథాలయాలల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులకు ఇండోర్ గేమ్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు బాపులపాడు శాఖా గ్రంథాలయాధికారి రాజు తెలిపారు. విద్యార్థులకు గురువారం కేరమ్స్, చెస్ ఆటల్లో శిక్షణతో పాటు మెలకువలను నేర్పించారు.

గన్నవరం : చిన్న నాటి నుంచే విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవరుచుకోవాలని ముస్తాబాద గ్రంథాలయ అధికారి కె.జ్యోతికుమారి అన్నారు. మండలంలోని గ్రంథాలయాల్లో గురువారం విద్యార్థులకు పుస్తక పఠనం, డ్రాయింగ్, ఆటపాటలు నేర్పించారు. జ్యోతికుమారి మాట్లాడుతూ జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు కొనసాగుతాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పురుషోత్తపట్నం గ్రంథాలయంలో విద్యార్థులతో సూదిరెడ్డి రేవంత్ యోగసనాలు వేయించారు. గ్రంథాలయ అధికారి కె.కృపానందం పాల్గొన్నారు.

ఉయ్యూరు : గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విజ్ఞానం పెంపొందించుకోవాలని రిసోర్స్ పర్సన్ డి.దైవాజీ అన్నారు. ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో గురువారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు జనరల్ నాలెడ్జి బోధించారు. విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించి వాటిలోని నీతిని వివరించారు. గ్రంథాలయ అధికారి బి.రమణి సిబ్బంది పాల్గొన్నారు.



ముస్తాబాద గ్రంథాలయంలో పుస్తకపఠనం చేస్తున్న విద్యార్థులు



ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు

అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం

• ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గుణదల, మే 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలంలోని రామవరప్పాడు గ్రామంలోని పీఎస్ఆర్ కాలనీలో గురువారం లబ్ధిదారులకు ఆయన పింఛన్లు అందజేశారు లబ్ధిదారుల వద్దకు వెళ్లిన యార్లగడ్డ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా నిర్దిష్ట గడువులోగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. టీడీపీ నాయకులు కొల్లా ఆనంద్, గ్రామ సర్పంచ్ వరి శ్రీదేవి, రామవరప్పాడు టిడిపి అధ్యక్షుడు నబిగాని కొండ, ఉప సర్పంచ్ అద్దేపల్లి సాంబశివనాగరాజు(సాంబు) తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** తాడిగడప కాల్వ కట్టలపై గురువారం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సామాజిక పింఛన్లను అందజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొన్న చంద్రబాబుకు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. అనుమోలు ప్రభాకరరావు, తుమ్మల రాంకుమార్, నర్రాచంటి తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** సామాజిక పింఛన్లు రూ. 3 వేల నుంచి రూ.4వేలకు దివ్యాంగులకు రూ.6 వేలు పింఛను ఇస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగుయువత అధ్యక్షుడు దండమూడి చౌదరి అన్నారు. గండిగుంటలో గురువారం పంచాయతీ కార్యదర్శి కుమార్, సచివాలయ సిబ్బందితో కలసి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. **ఉంగుటూరు :** సామాజికంగా వెనుకబడిన పేద ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించి, అండగా నిలవడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి అన్నారు. ఇందుపల్లిలో గురువారం సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. టీడీపీ గ్రామకమిటీ నాయకులు చల్లగుళ్ల లక్ష్మణరావు, తుమ్మల రఘు, చల్లగుళ్ల సందీప్, డి.వేణు, ఇందుపల్లి యోహాన్ తదితరులు పాల్గొన్నారు.



రామవరప్పాడులో పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



ఇందుపల్లిలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి



గండిగుంటలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దండమూడి చౌదరి

'దివి' కల సాకారం!



నేడు గుల్లలమోదలో క్షిపణి పరీక్షా కేంద్రానికి వర్చువల్‌గా ప్రధాని శంకుస్థాపన ● దివిలో హర్షాతిరేకాలు

దివి ప్రాంతవాసులు దాదాపు 15 ఏళ్లుగా ఎదురుచూస్తున్న డీఆర్‌డీవో క్షిపణి పరీక్షా కేంద్రం ఆశలు సాకారమయ్యే సమయం ఆసన్నమైంది. ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అమరావతి నుంచి వర్చువల్‌గా గుల్లలమోదలో నిర్మించతలపెట్టిన క్షిపణి పరీక్షా కేంద్రం 2వ దశ పనులకు శంకుస్థాపన చేయనుండటంతో దివి ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో దాదాపు రూ.25వేల కోట్లకుపైగా వెచ్చించి డీఆర్‌డీవో క్షిపణి పరీక్షా కేంద్రాన్ని అభివృద్ధి చేయనుండటంతో మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రారంభోత్సవాన్ని కనులారా వీక్షించేందుకు దివి ప్రజలు సన్నద్ధమవుతున్నారు.

- అవనిగడ్డ, ఆంధ్రజ్యోతి

ఒడిశాలోని బాలశౌర్ కంటే దీర్ఘ శ్రేణి క్షిపణులు పరీక్షించగల సామర్థ్యంతో మరో పరీక్షా కేంద్రాన్ని నిర్మించాలని డీఆర్‌డీవో భావించింది. దీంతో గుల్లలమోద అనుకూలంగా ఉంటుదేమోనని 2009, 2010లోనే అధికారులు సర్వే చేశారు. క్షిపణి పరీక్షా కేంద్రం నిర్మించేందుకు మంచి ప్రాంతమని 2011లో నిర్ధారించుకున్నారు. తరువాత మళ్లీ ఇతర ప్రాంతాల్లోనూ సర్వే నిర్వహించారు. చివరికి 2012లో గుల్లలమోదే పరీక్షా కేంద్రానికి అనుకూలమని తేల్చారు. దీంతో 386 ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా కుదరలేదు. 2014లో టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే డీఆర్‌డీవో అధికారులు మరోమారు సంప్రదించగా 2017లో చంద్రబాబు ప్రభుత్వం రెవెన్యూ ఆధీనంలోని 321 ఎకరాలు, మరో 65 ఎకరాల అభయారణ్యం భూములను కేటాయించింది. అదే ఏడాది రక్షణ మంత్రిత్వ శాఖ ప్రాజెక్టుకు సంబంధించి తొలిదశ అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాంతం సీఆర్‌జెడ్ పరిధిలో ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర రక్షణ శాఖ ఉమ్మడిగా కృషి చేసి 2018లో ఈ ప్రాంతాన్ని సీఆర్‌జెడ్ పరిధి నుంచి మినహాయిస్తూ గెజిట్ విడుదల చేయటంతో పనులు ప్రారంభమయ్యాయి. తొలిదశలో కాంపౌండ్ వాల్, పరిపాలన భవనాలను నిర్మించి మెరక పనులు పూర్తి చేసింది.



మొదటి దశలో గుల్లలమోదలో నిర్మించిన భవనాలు

అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం మారటంతో డీఆర్‌డీవోకు రాష్ట్ర ప్రభుత్వానికి సహృద్భావ పరిస్థితులు దెబ్బతినటంతో ప్రాజెక్టు పనులు నత్తనడకన కొనసాగాయి. 2022లో జరిగిన కేంద్ర రక్షణ రంగ బడ్జెట్‌లో డీఆర్‌డీవో ప్రాజెక్టుకు సంబంధించి కేటాయింపులు జరిగినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాకారం లేకపోవటంతో మరుగున పడిపోయింది.

మళ్లీ పట్టాలెక్కిన డీఆర్‌డీవో ప్రాజెక్టు

2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో పనులు మళ్లీ పట్టాలెక్కాయి. సీఎం చంద్రబాబు, రక్షణ మంత్రిత్వ శాఖ, డీఆర్‌డీవో అధికారులతో పలుమార్లు సంప్రదింపులు జరిపి క్వార్టర్స్ నిర్మాణం, టౌన్‌షిప్‌ఎల నిర్మాణానికి కావాల్సిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇవ్వటంతో డీఆర్‌డీవో అధికారులు పనులను మొదలు పెట్టారు. జనవరిలోనే పనులు పునఃప్రారంభించాలని భావించినా అనుమతులు, కేటాయింపుల తర్వాతే ప్రాజెక్టు శంకుస్థాపనలు చేసి పనులను పూర్తిగా చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోవటంతో ఈ 4 నెలల్లో ఆ ప్రక్రియ పూర్తయినట్టు తెలుస్తోంది. దీంతో రాజధాని అమరావతి శంకుస్థాపనకు విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగానే డీఆర్‌డీవో ప్రాజెక్టు 2వ దశ పనులకు శంకుస్థాపన చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడంతో రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. నేడు అమరావతికి రానున్న ప్రధాని మోదీ ఈ పనులను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.



ఆర్థిక పరిస్థితులు మెరుగవుతాయి: ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

డీఆర్‌డీవో క్షిపణి పరీక్షా కేంద్రం ద్వారా దివి ప్రాంతంలో ఆర్థిక పరిస్థితులు గణనీయంగా మెరుగవుతాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుంది. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రాజెక్టు కోసం కృషి చేసి సాధించారు. వారికి దివి ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.

నవ్యాంధ్ర ప్రదేశ్‌కు తలమానికం

బొబ్బా గోవర్ధన్, పారిశ్రామిక వేత్త

నాగాయలంక మండలం గుల్లలమోదలో డీఆర్‌డీవో నిర్మించనున్న క్షిపణి పరీక్షా కేంద్రం దివిసీమను నవ్యాంధ్ర ప్రదేశ్‌కు తలమానికంగా నిలబెట్టే ప్రాజెక్టు అవుతుందనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అణుశాస్త్రవేత్తగా ఎడ్లంక వాసి పద్మశ్రీ మైనేని హరి ప్రసాద్ దివిసీమ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తే ఇప్పుడు సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో దివిసీమ ఖ్యాతి ప్రపంచ రక్షణ రంగంలో సుస్థిరం చేయగలదు.



మెయిన్స్‌కు పటిష్ఠ ఏర్పాట్లు

● గ్రూప్-1 పరీక్షకు హాజరవనున్న 1,801 మంది అభ్యర్థులు

● డీఆర్‌వో లక్ష్మీనరసింహం

వన్‌టౌన్, మే 1 (ఆంధ్రజ్యోతి): ఈనెల 3 నుంచి 9 వరకు 7 రోజుల పాటు నిర్వహించే ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు చేసిన ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై గురువారం డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏపీపీఎస్సీ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షలకు నగరంలో ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేఎస్‌ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల, పటమటలంక, బీఎస్ ఆర్కే మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, బీఎస్‌ఆర్‌కే కాంప్లెక్స్, జమ్మిచెట్టు సెంటర్, మొగల్రాజపురం, గాంధీజీ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ పార్క్ రోడ్ ఎదురుగా, వన్‌టౌన్, సీవీఆర్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, గవర్నర్‌పేట, బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల, రెడ్ సర్కిల్, కేవీఆర్ జూనియర్ కళాశాల, మసీదు స్ట్రీట్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు భవానీపురంలో నిర్వహిస్తున్నామన్నారు. 1,801 మంది అభ్యర్థులు హాజరు కానుడగా, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులతో సహా పరీక్షా కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకే చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్‌తో కలుపుకుని 9.45 గంటల వరకు మాత్రమే అనుమతి ఇస్తారన్నారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా తాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి రాసే పరీక్ష కేంద్రం ఒకేలా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చూసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా సదుపాయాలు కల్పించి సిద్ధంగా ఉంచాలని డీఆర్‌వో అధికారులను ఆదేశించారు.

చంద్రయ్య కాలువ రీడింగ్ పెంచాలి

● నందివాడ, ఉనికిలి డీసీ చైర్మన్లు ఏసుబాబు, నానారావు

నందివాడ, మే 1 (ఆంధ్రజ్యోతి): శివారు గ్రామాల మంచినీటి చెరువులు నిండాలంటే చంద్రయ్య కాలువకు 120 వరకు రీడింగ్ ఉండేలా నీళ్లు వదలాలని ఇరిగేషన్ ఈఈ ఆంజనేయ ప్రసాద్‌కు నందివాడ మండల డీసీ చైర్మన్ బొమ్మనబోయిన ఏసుబాబు ఉనికిలి డీసీ చైర్మన్ పాలడుగు నానారావు కోరారు. గురువారం ఇరిగేషన్ ఈఈ ఆంజనేయ ప్రసాద్ గుడివాడ నుంచి పోలుకొండ చంద్రయ్య కాలువ లాకుల వద్దకు ఏరుకుని కాలువలో నీరు ఎలా ప్రవహిస్తున్నదీ పరిశీలించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు అక్కడికి చేరుకుని చంద్రయ్య కాలువ 3 మండలాలకు, 30 గ్రామాలకు గుండెలాంటిదన్నారు. ఈ కాలువ నిండుగా వస్తేనే శివారు గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు. దండిగానపూడి టీడీపీ నేత జగన్ మాట్లాడుతూ ఈ చంద్రయ్య కాలువపై సుమారు 50 మోటార్లు వరకు చేపల చెరువులకు నీళ్లు తోడుకుంటున్నారని, కరెంట్ ఫీజులు లాగేసినా కొత్తవి తెచ్చి ఆడిస్తున్నారన్నారు. 10 మోటార్లున్న వాళ్లు 3 మోటార్లు తోడుకోమని చెప్తున్నా వినటం లేదని ఈఈ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తమ్మారెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రయ్య కాలువ లాకులు పూర్తిగా పాడైపోయాయని, 4ఏళ్ల క్రితం రైతులంతా కలిసి బాగు చేయించుకున్నామన్నారు. ఇప్పుడన్నా బాగుచేయించాలని కోరారు. గతంలో కొన్ని డ్రాపులుండేవని, కానీ లాకుల తలుపులు పోవటంతో ఏ ఒక్క కాలువ కట్టే విధానం లేక చేపల చెరువుల రైతులు నీళ్లు వచ్చినప్పుడు రాత్రనక, పగలనక నీళ్లు తోడుతుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా డ్రాపులను బాగుచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం డీఈ భరత్ మాట్లాడుతూ చంద్రయ్య కాలువ పక్కనున్న డ్రాపులకు ఎస్టిమేషన్లు వేసి అధికారులకు పంపించామన్నారు. ఉప్పల వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, వెంకట కృష్ణారావు, సుధాకర్, రాయుడు శ్రీనివాసరావు, ధర్మపాల్, ఇరిగేషన్ ఏఇ బేగ్, రైతులు పాల్గొన్నారు.



పోలుకొండలో చంద్రయ్య కాలువ వంతెనపై రైతులతో మాట్లాడుతున్న అధికారులు

వారం రోజులు నీరు వదలాలి: పిన్నమనేని

చంద్రయ్య కాలువకు ఇంకో వారం రోజులు తాగునీరు వదలాలని ఇరిగేషన్ ఈఈ ఆంజనేయ ప్రసాద్‌కు మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు కోరారు. చంద్రయ్య కాలువ పరీక్షించేందుకు వచ్చిన ఇరిగేషన్ అధికారులు పిన్నమనేనిని రుద్రపాకలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పిన్నమనేని మాట్లాడుతూ చంద్రయ్య కాలువ ఆయకట్టు అంతా చేపల చెరువులు కావటంతో చంద్రయ్య కాలువ ద్వారా నీళ్లు వస్తున్నాయంటే మోటారు విపరీతంగా బిగతించి కిందకు నీళ్లు రానియ్యకుండా తోడేస్తుకుంటున్నారన్నారు. అధికారులు చెప్పినా వినటం లేదన్నారు. శివారు గ్రామాలకు నీరందాలంటే ఇంకో వారం నీళ్లు ఇవ్వాలన్నారు. ఇప్పటికే నీళ్లు వచ్చి 10 రోజులయినా రుద్రపాక పంచాయతీ మంచినీటి చెరువు నిండలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ఇరిగేషన్ డీఈ భరత్, ఏఈ బేగ్, పైడియ్య, కోటయ్య, ఉప్పల వెంకటేశ్వరరావు, వెంకట కృష్ణారావు (బుజ్జిబాబు), సుధాకరరావు, శ్రీనివాసరావు, నాయుడు నాగరాజు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

పెద్దాయనా బాగున్నారా... పెన్షన్ సమయానికి అందుతోందా!

● ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో కలెక్టర్ లక్ష్మీశ పలకరింపు



దివ్యాంగుడికి పెన్షన్‌ను అందిస్తున్న కలెక్టర్

బెంజిసర్కిల్, మే 1 (ఆంధ్రజ్యోతి): పెద్దాయనా బాగున్నారా.. సమయానికి పెన్షన్ అందుతుందా.. ఆరోగ్య ఎలా ఉంది.. ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నారా అంటూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పలకరించారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా విజయవాడ తూర్పు నియోజకవర్గంలో గురువారం జరిగిన పెన్షన్ల పంపిణీలో కలెక్టర్ పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈసందర్భంగా లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,28,388 పెన్షన్లకు రూ.98.14 కోట్లు మేర పంపిణీ జరుగుతోందన్నారు. డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, యూసీడీ పీవో వెంకట నారాయణ పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేక అధికారి జయలక్ష్మి

పటిష్ఠ పర్యవేక్షణతో పెన్షన్ల పంపిణీ

ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జయలక్ష్మి

బెంజిసర్కిల్, మే 1 (ఆంధ్రజ్యోతి): పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎంతగానో ఉపయోగపడుతోందని రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ), ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం జయలక్ష్మి అధికారులతో కలిసి తూర్పు నియోజకవర్గం, వార్డు సచివాలయం-82 పరిధిలోని పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పెన్షన్ల ప్రక్రియను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇంటివద్దనే అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. అధికారులతోపాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, బండి రామకృష్ణ

ఆర్థిక భద్రతకు కట్టుబడి ఉన్నాం

మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, మే 1 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేసిన ఘనత దక్కిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం రాజీవ్‌నగర్, సుల్తానగరంలో మంత్రి కొల్లు రవీంద్ర పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛన్లు రూ. 4వేలకు పెంచామని, దివ్యాంగులకు రూ.6వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15వేల చొప్పున అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి నిలిపేసిన 90 వేల మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. పింఛన్ల కోసం ఏటా రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రతి నెలా 1వ తేదీన సామాజిక పింఛన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి శుక్రవారం ప్రధాని మోదీ వస్తున్నారని, ప్రతి ఇంటి నుంచి ఒకరు చొప్పున దేశ ప్రధాని సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ, మచిలీపట్నం నియోజకవర్గంలో 30వేల మందికి పింఛన్లు ప్రతి నెలా సకాలంలో అందిస్తున్నామన్నారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, టీడీపీ నగరాధ్యక్షుడు ఎండీ ఇలియాస్ పాషా, జనసేన నగరాధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు. కాగా పింఛను పొందిన మహిళలు కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం పలికారు. రాజీవ్‌నగర్ వాసులు ఆయనకు తమ సమస్యలను వివరించారు.

దుర్ఘటనపై రాజకీయం.. దురదృష్టకరం

సింహాచలం దుర్ఘటనపై వైసీపీ నేతలు రాజకీయం చేయడం ఆశ్చర్యంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం ఆయన కొనకళ్ల నారాయణరావు, బండి రామకృష్ణతో కలిసి మీడియాతో మాట్లాడారు. సంఘటన జరిగిన వెంటనే హోం మంత్రి అనిత దేవాలయానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారన్నారు. వర్షాల కారణంగా గోడ కూలిందని, బాధితులకు సరైన న్యాయం చేకూరుస్తామన్నారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందన్నారు. ఈ సంఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.



నెట్టెం రఘురామ్‌ను సత్కరిస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలు

కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెంకు సత్కారం

వన్‌టౌన్, మే 1 (ఆంధ్రజ్యోతి): కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్‌ను టీడీపీ నేతలు గురువారం సాదరంగా సత్కరించారు. ఆటోనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, నేతలు గొల్లపూడి నాగేశ్వరరావు. జాస్తి సురేష్, యార్లగడ్డ రమేశ్ ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. రఘురామ్‌ను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నియమించినందుకు సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

బండి రామకృష్ణ పదవికి వన్నె తెస్తారు

● మంత్రి కొల్లు రవీంద్ర



రామకృష్ణను సత్కరిస్తున్న మంత్రి కొల్లు

మచిలీపట్నం టౌన్, మే 1 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ తనకిచ్చిన కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ పదవికి వన్నె తెస్తారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం మచిలీపట్నంలో బండి రామకృష్ణను మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయానికి బండి రామకృష్ణ కృషి చేశారన్నారు. తనకిచ్చిన పదవికి సరైన న్యాయం చేకూరుస్తానని బండి రామకృష్ణ అన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని, జనసేన నగరాధ్యక్షుడు గడ్డం రాజు, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, టీడీపీ నగరాధ్యక్షుడు ఎండీ ఇలియాస్ బాషా పాల్గొన్నారు. కాగా రామకృష్ణను టీడీపీ, బీజేపీ నేతలు వివిధ ప్రాంతాల్లో సత్కరించారు.

మూడు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌చార్జిల నియామకం

మచిలీపట్నం, మే 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మూడు వ్యవసాయ సహకార పరపతిసంఘాలకు అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జిలను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. జిల్లాలోని పెనమలూరు పీఏసీఎస్‌కు అఫిషియల్ పర్సన్‌ఇన్‌చార్జిగా కేడీసీసీబీ పటమట బ్రాంచ్ సూపర్‌వైజర్ వీ శివన్నారయణను నియమించారు. భద్రిరాజుపాలెం పీఏసీఎస్ అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జిగా ఎస్‌డీఎల్‌సీవో గుడివాడ అసిస్టెంట్ రిజిస్ట్రార్-4గా పనిచేస్తున్న డీ అలంకార్‌ను నియమించారు. పాములసాడు పీఏసీఎస్ అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జిగా గన్నవరం ఎస్‌డీఎల్‌సీవో అసిస్టెంట్ రిజిస్ట్రార్ జే నాగభూషన్‌ను నియమించారు. వీరు 6 నెలలు, లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంది.



ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న చిన నరసింహులు, కాశీనాథుని

స్ఫూర్తిప్రదాత కాశీనాథుని

● వెటర్నరీ జేడీ చిన నరసింహులు


మచిలీపట్నం టౌన్, మే 1 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడు, విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు దాతృత్వం, దేశభక్తి పలువురికి స్ఫూర్తిదాయకమని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ చిననరసింహులు అన్నారు. కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు జయంతి సందర్భంగా గురువారం చిత్రకళా సంసద్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి వారి మనుమడు కాశీనాథుని నాగేశ్వరరావు, జేడీ చిననరసింహులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల వేసవి ఉచిత చిత్రలేఖన శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ నెల 8న ఎలకుర్రు గ్రామంలో నిర్వహించనున్న విశ్వదాత అవార్డు గ్రహీతల ప్రదానోత్సవ ఆహ్వాన పత్రికలను జేడీ నరసింహులు, కాశీనాథుని నాగేశ్వరరావు ఆవిష్కరించారు. చిత్రకళా సంసద్ అధ్యక్షుడు సింగరాజు గోవర్ధన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కాశీనాథుని నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు స్వగ్రామైన ఎలకుర్రులో ఈ నెల 8న రాత్రి 7 గంటలకు విశ్వదాత అవార్డుల ప్రదానం నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రంగాల ప్రముఖులకు అవార్డులు అందిస్తున్నామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, చిత్రలేఖన ఉపాధ్యాయుడు దావులూరి మనీష్, భవిష్య, రాజారాం పాల్గొన్నారు.

బావిలో ట్రాక్టర్ పడి యువకుడి దుర్మరణం



ఎ.కొండూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): పొలంలో దుక్కిదున్నడం కో సం వెళ్లిన ట్రాక్టర్ అదుపు తప్పి పొలం పక్కనే ఉన్న బావిలో పడటంతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో జరిగింది. చల్లా హరిష్ (20) అనే యువకుడు ట్రాక్టర్‌తో దుక్కిదున్నడం కోసం గురువారం రాత్రి 8 గంటల సమయంలో వెళ్లాడు. పొలం దున్నుతుండగా పాత బావి చుట్టూ పొదలు, చెట్లు పెరిగి ఉండటంతో గమనించని హరీష్ ట్రాక్టర్ సహా అదుపుతప్పి ప్రమాదవశాత్తు బావిలో పడిపోయాడు. ఈ ప్రమాదంలో హరి అక్కడక్కడే మృతి చెందాడు. గత ఏడాది మృతుడి తండ్రి మరణించడంతో, ఆ కుటుంబానికి హరిష్ ఆధారం. చేతికి అందివచ్చిన కుమారుడు మృతి చెందటంతో ఆ కుటుంబం తీవ్రంగా రోదిస్తుంది.

వ్యవసాయ బావిలో పడి రైతు మృతి



వత్సవాయి, మే 1 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఒక రైతు మృతి చెందిన సంఘటన గురువారం వత్సవాయిలో జరిగింది. గ్రామానికి చెందిన కర్నాటి నవీన్‌కుమార్ (45) పదెకరాలు వ్యవసాయం చేస్తుంటాడు. సుబాబుల్ తోటలో కలుపు పెరగకుండా మందు కొట్టేందుకు వెళ్లి నీళ్ల కోసం తోటలో ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి అందులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. భర్త ఎంతసేపటికి రాకపోవడంతో భార్య కుటుంబ సభ్యులు బావి వద్దకు వెళ్లి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడు. మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీసి ఇంటికి తరలించారు. భార్య లలిత కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. నవీన్‌కు ఒక కుమారుడు ఉన్నాడు. రైతు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

హత్యకేసులో నిందితుడి అరెస్ట్, రిమాండ్

జగ్గయ్యపేట రూరల్, మే 1 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి శివారులో యువకుడి హత్యకు పాల్పడిన ఘటనలో నిందితుడైన అవుడి రాఘవను గురువారం అదుపులోకి తీసుకుని విజయవాడ 6వ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించి జగ్గయ్యపేట సబ్‌జైలుకు తరలించినట్టు చిల్లకల్లు ఎస్ఐ తోట సూర్య శ్రీనివాస్ తెలిపారు. ఏప్రిల్ 27న ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతి సమాచారంతో సీఐ వెంకటేశ్వర్లు, పోలీసులు అక్కడకు చేరుకుని తెలంగాణ రాష్ట్రం కోదాడకు చెందిన షేక్ నాగుల్‌మీరా అలియాస్ ఫిరోజ్‌గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు నిర్వహించారు. గురువారం గరికపాడు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసింది తానేనని ఒప్పుకోవటంతో కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 460

కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయడం సరికాదు : టీడీపీ

పెడన, మే 1 (ఆంధ్రజ్యోతి) : బుధవారం జరగాల్సిన కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని వాయిదా వేయడం పట్ల టీడీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. యక్కల శ్యామలయ్య, కమ్మగంటి బాబు, యర్రా నాగరాజు, పరసా జితేంద్ర, తమ్మా భీమయ్య గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అత్యవసర అంశాల పేరుతో సమావేశం ఏర్పాటు చేసి సభ్యులను ఆహ్వానించిన చైర్‌పర్సన్ చట్టపరిధిలో లేని అంశాన్ని అజెండాలో పెట్టలేదన్న సాకుతో వాయిదా వేయడం శోచనీయమని విమర్శించారు. అజెండాలో వైసీపీ కౌన్సిలర్లు కోరిన అంశం లేదని తెలిసి కూడా సమావేశాన్ని ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. కమిషనర్‌కు కనీసం వివరణ ఇచ్చే అవకాశం కూడా వైసీపీ కౌన్సిలర్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న తాడికొండ వెంకటేశ్వరరావు

శ్రీకాకుళంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఘంటసాల, మే 1 (ఆంధ్రజ్యోతి) : శ్రీకాకుళంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ (శ్రీకాకుళం ప్రీమియర్ లీగ్) (ఎస్‌పీఎల్)ను రాష్ట్ర తెలుగు యువత నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) గురువారం ప్రారంభించారు. శ్రీకాకుళేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా క్రీడా మైదానంలో రిబ్బన్ కట్ చేసి పోటీలను ఆయన ప్రారంభించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో పయనించకుండా ఉండేందుకు టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడాకారులను ఆయన అభినందించారు. టీడీపీ నేత దాసం రామకృష్ణ, కూటమి నేతలు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

పోలాశమ్మ వార్షిక మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

అవనిగడ్డ రూరల్, మే 1 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు పులిగడ్డలో జరిగే పోలాశమ్మ వార్షిక మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆయన కుమారుడు మండలి వెంకట్రామ్ గురువారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ కన్వీనర్ మండలి వెంకటేశ్వరరావు, కో-కన్వీనరు మండలి వెంకట శేషగిరిరావు, అద్దంకి రాంబాబు, మండలి సుబ్రహ్మణ్యం మండలి భావన్నారాయణ, మండలి ప్రమోదు, మండలి నాగేంద్ర, కూనపరెడ్డి సత్యనారాయణ, మండలి రామకోటి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులను సన్మానించి నగదు బహుమతులు అందిస్తున్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు సన్మానం

చల్లపల్లి, మే 1 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి ఎన్టీఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రతిభావంతులకు సన్మానం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన బత్తుల బ్యూలా పాలవెల్లి (575), జి.శశికళ (574)లను వాకర్స్ సభ్యులు దుశ్శాలువాలతో సత్కరించారు. పాలవెల్లికి రూ.5 వేలు, శశికళకు రూ.మూడు వేలు నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. ఆదర్శ రైతు పుట్టి ఆదినారాయణను సన్మానించారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అడపా గురవయ్య, కైతేపల్లి దాస్, జీవి.తాతారావు, దుట్టా శివరాంప్రసాద్, మత్తి రాంబాబు, ఎ.ఎ.రాజారావు, కోడూరు వెంకటేశ్వరరావు, ఉప్పల సాంబశివరావు, అంబటి బసవ శంకరరావు, యన్నం చంద్రయ్య, హెచ్‌సీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారికిరువైపులా చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

మోపిదేవి, మే 1 (ఆంధ్రజ్యోతి) : పెదప్రోలు పంచాయతీ శివారు శివరామపురం వద్ద ప్రధాన రహదారికిరువైపులా ఉన్న చెట్లు నరికిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. చల్లపల్లి నుంచి పెదకళ్లేపల్లి వెళ్లే ఆర్ అండ్ బీ రహదారికిరువైపులా శివరామపురం వద్ద గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పది సంవత్సరాల క్రితం చెట్లు నాటడం జరిగింది. వాటిని బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. చెట్లు నరికి వేయటాన్ని గమనించిన స్వచ్ఛ శివరామపురం కార్యకర్తలు స్వచ్ఛ చల్లపల్లి నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి, స్వచ్ఛ శివరామపురం కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. వీఆర్వో నాగమల్లేశ్వరరావు శివరామపురం వెళ్లి చెట్లు నరికిన ప్రదేశాన్ని పరిశీలించి నివేదిక తహసీల్దార్‌కు అందించనున్నట్లు తెలిపారు.



పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న దింటకుర్తి రవికుమార్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి

పారిశుధ్య కార్మికులకు దుస్తుల బహూకరణ

చల్లపల్లి, మే 1 (ఆంధ్రజ్యోతి) : కార్మిక దినోత్సవం సందర్భంగా చల్లపల్లికి చెందిన వ్యాపార ప్రముఖుడు, విజయా ఆయిల్ కంపెనీ అధినేత దింటకుర్తి శ్రీరంగనాయకులు (రంగారావు) దాతృత్వంతో పంచాయతీ కార్మికులు 55 మందికి నూతన దుస్తులను బహూకరించారు. రంగారావు కుమారుడు దింటకుర్తి రవికుమార్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి చేతులమీదుగా పారిశుధ్య, వాటర్‌వర్క్స్ కార్యాలయ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈవో పివి.మాధవేంద్రరావు, వేముల శ్రీనివాసరావు, హరి తదితరులు పాల్గొన్నారు.





రేవతి సెంటర్‌లో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నరసింహారావు, ప్రభుత్వాసుపత్రి వద్ద మాట్లాడుతున్న సీపీఐ నేత లింగం ఫిలిప్





చల్లపల్లిలో మాట్లాడుతున్న అడ్డాడ ప్రసాద్‌బాబు, అవనిగడ్డలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య కృషి

• మేడే వేడుకల్లో కార్మిక సంఘాల నేతలు, ప్రజాప్రతినిధుల ఉద్ఘాటన

మచిలీపట్నం టౌన్, మే 1 (ఆంధ్రజ్యోతి) : కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాలని కార్మిక సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు, వక్తలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే గురువారం ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నంలో సీఐటీయూ, ఏఐటీయూ, బెల్, ఎల్‌ఐసీ ఉద్యోగుల సంఘం, జిల్లా ఆసుపత్రి ఉద్యోగుల సంఘంతో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మిక పతాకాలను ఎగురవేసి, ప్రదర్శన నిర్వహించారు. రేవతీసెంటర్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏఐటీయూసీ నేత లింగం ఫిలిప్ జెండా ఎగురవేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆశాలత, ఆర్‌ఎంవోతో పాటు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యం లో ఆర్టీసీ కార్గో నాయకుడు దుర్గారావు జెండా ఎగురవేశారు. ఎల్‌ఐసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సంఘ నాయకులు జె. సుధాకర్ జెండాను ఆవిష్కరించగా ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ మేడే విశిష్టతను వివరించారు. **పెడన :** వామపక్షాల ఆధ్వర్యంలో పెడనలో మేడే ఘనంగా నిర్వహించారు. సీపీఐ ఆధ్వర్యంలో బ్రహ్మపురం, వివేకానంద పార్కులో అరుణపతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. ర్యాలీ నిర్వహించారు. కృష్ణతులసి థియేటర్ సెంటర్, బంగ్లా స్కూల్ సెంటర్, బస్టాండ్ సెంటర్లలో గల సీపీఐ స్థూపాల వద్ద ఎర్ర జెండాలను ఎగురవేశారు. 200 మంది కార్మికులకు ఎర్ర కండువాలు పంపిణీ చేశారు. సీపీఐ నాయకులు కట్టా హేమసుందరరావు, తుమ్మా చినకొండయ్య, బళ్ల గురునాథరావు, బూసం బాలసుబ్రహ్మణ్యం, కుర్మా విఘ్నేశ్వరరావు, గుత్తి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు సెంటర్, బ్రహ్మపురం సెంటర్, బస్టాండ్ సెంటర్లలో సీపీఎం స్థూపాల వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. సీపీఎం నాయకులు వాసా గంగాధరరావు, గోరు రాజు, పంచల నరసింహారావు, సజ్జా మూర్తిరాజు, ఉట్ల పేరయ్యలింగం తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ హక్కుల సాధనకు శ్రమజీవులు ఐక్యంగా పోరాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు పిలుపునిచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని అన్ని గ్రామశాఖల్లో మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామశాఖల కార్యదర్శులతో కలిసి ప్రసాద్ బాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. చల్లపల్లి విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన అనంతరం ప్రసాద్‌బాబు మాట్లాడుతూ, పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. రైతుసంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి, హనుమానుల రాణీకుమారి, ఉప్పాల సాంబశివరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, నక్కా శ్రీనివాసరావు, కొల్లూరి శ్రీధర్, మల్లుపెద్ది రాజా, ఆర్ఎంపీ శేషు తదితరులు పాల్గొన్నారు.సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు చల్లపల్లితో పాటు పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. సీఐటీయూ, సీపీఎం నాయకులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో, రిక్షా కార్మికులు పాల్గొన్నారు. కాగా, కార్మిక దినోత్సవం సందర్భంగా పార్కులో పనిచేసే సాలా నాగరాజు, కైలా శ్రీనివాసులకు ఉపాధ్యాయుడు షేక్ రఫీ షెూరి నూతన వస్త్రాలు బహూకరించారు.

బంటుమిల్లి : బంటుమిల్లిలో జరిగిన మే డే వేడుకల్లో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘాల నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ తాపీ, పెయింటింగ్ ఎలక్ట్రానిక్, కార్పెంటర్, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, వ్యవసాయ, వ్యవసాయేతర కార్మికులు పాల్గొని పలు చోట్ల జెండా ఆవిష్కరణ చేశారు. మాజేటి శివశ్రీనివాసరావు, అజయ్ ఘోష్, బొడ్డు నాగరాజు, కొమ్మాలపాటి రవి, సుజ్ఞానం జనార్దన్, పొదిలి వెంకన్న, వంగరరాజు, వర్ల శ్రీను, పంచాయితీ నాగరాజు పాల్గొన్నారు **మోపిదేవి :** మే డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి చిరివేళ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్, రిక్షా యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక పతాకాన్ని ఎగురవేశారు. ా కార్మికులకు, గ్రామస్థులకు మిఠాయిలు అందించి మేడే శుభాకాంక్షలు తెలిపారు. **ఘంటసాల :** సీపీఎం నాయకులు వాకా రామచంద్రరావు, మే డంకి వెంకటేశ్వరరావు సత్రం సెంటర్‌లో అరుణ పతాకాన్ని ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కొడాలి సెంటర్‌లో సీఐటీయూ పతాకాన్ని పల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. జంపాన బాల వీర రాఘవయ్య, గోవింద రాజులు, సాగర్, మోర్ల రామాంజనేయులు, గొరుముచ్చు శ్రీనివాసరావు, చిర్ల తేజ, తెల్లాకుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **నాగాయలంక :** మేడే వేడుక నాగాయలంకలో పలు చోట్ల ఘనంగా జరిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కన్నా రాజు, తలశిల లీలా మనోహర్, గుంటూరు మోహనరావు, చీరాల రాజారావు, వాడపల్లి నాగేశ్వరరావు, షేక్ జానీ, వసంతరావు, గాంధీ తదితరులు పాల్గొని అరుణ పతాకాలను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలను పంచి పెట్టారు. **అవనిగడ్డ :** అవనిగడ్డ వంతెన సెంటర్‌లోని ఆటో స్టాండ్ వద్ద ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కార్మిక జెండాను ఎగురవేయగా, కూటమి నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి వెంకట్రామ్, పరుచూరి దుర్గా ప్రసాద్, బచ్చు రఘునాథ్, రాజనాల వీరబాబు, పంద్రాజు లంకమ్మ ప్రసాద్, లుక్కా వెంకట పిచ్చియ్య, రేపల్లె రవీంద్ర, మండలి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. అవనిగడ్డలోని పలు కార్మిక కర్షక సంఘాల కార్యాలయాల వద్ద మండల టీడీపీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు కార్మిక పతాకాన్ని ఎగురవేశారు.

అవనిగడ్డ రూరల్ : పులిగడ్డలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం నిర్వహించి జెండాను ఎగురవేశారు. సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ దోవారి రమేష్, ఆరిగ కొండలు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



పెడనలో మేడే వేడుకల్లో కార్మిక సంఘాల నేతలు



బంటుమిల్లిలో పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే కాగిత



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎల్ఐసీ ఉద్యోగ సంఘం నేతలు



కమిషనర్ సత్యనారాయణకు ప్రసాదాలు అందిస్తున్న పర్యవేక్షకులు మధుసూదనరావు



నిత్యాన్నదాన పథకానికి విరాళం అందిస్తున్న దాతలు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో బీసీ సంక్షేమ శాఖ కమిషనర్

మోపిదేవి, మే 1 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.సత్యనారాయణ గురువారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

నాగపుట్టలో పాలుపోసి స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో సత్కరించారు. ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలు కమిషనర్‌కు అందించారు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన చంద్రశేఖర్ గౌడ్ - తనూజ దంపతులు రూ.1,05,000 విరాళంగా అందించారు. గురువారం ఉదయం ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. విరాళాన్ని నిత్యాన్నదాన పథకం ఇన్‌చార్జి డి.రామకృష్ణకు అందజేశారు.



సంస్థాగత ఎన్నిక నిర్వహిస్తున్న కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము

బందరు నగరంలోని పలు డివిజన్లలో టీడీపీ సంస్థాగత ఎన్నికలు

మచిలీపట్నం టౌన్, మే 1 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నంలోని పలు డివిజన్లలో గురువారం సంస్థాగత ఎన్నికలు జరిగాయి. కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. 39వ డివిజన్‌లో జరిగిన ఎన్నికల్లో డివిజన్ కమిటీ అధ్యక్షుడుగా మెట్టు పూర్ణ, ఉపాధ్యక్షుడిగా వీరంకి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా తంగిరాల వ్యాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గాదె శ్రీనివాస శర్మ, మురాల శ్రీనివాసరావు, పామర్తి వెంకటేశ్వరరావు, కట్టా అంజిబాబు, అక్కుమహంతి రాజా తదితరులు పాల్గొన్నారు.



ఇంతేరులో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతర కృషి

కృత్తివెన్ను, మే 1 (ఆంధ్రజ్యోతి) : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. చినపాండ్రాక, ఇంతేరు గ్రామాల్లో ఆయన పర్యటించి గురువారం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లను అందించారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఒడుగు తులసీరావు, టీడీపీ మండల కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెల్ల జిల్లేడు పుష్పార్చన నేడు

నాగాయలంక, మే 1 (ఆంధ్రజ్యోతి) : నాగాయలంకలో కృష్ణానది తీరాన వేంచేసి ఉన్న గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామికి ఈనెల 2వ తేదీ శుక్రవారం సాయంత్రం తెల్ల జిల్లేడు పుష్పాలతో అర్చన జరుగుతుందని, భక్తులు విరివిగా పాల్గొనాలని కమిటీ చైర్మన్ కోరారు.



ఇంటింటికీ పసుపు, కుంకుమ పంపిణీ

మచిలీపట్నం టౌన్, మే 1 (ఆంధ్రజ్యోతి) : గ్రామ కుంకుమ నోము కార్యక్రమంలో భాగం గా గురువారం గొడుగుపేట, రాజుపేటల్లో ముత్తైదువలు రిక్షాల్లో పసుపు, కుంకుమ, పండ్లు ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి మరీ పంచారు. సుందరి, కావ్య, మాధవి, అపర్ణ, లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెరకగౌడపాలెంలో యథేచ్ఛగా బుసక తవ్వకాలు

కోడూరు, మే 1 (ఆంధ్రజ్యోతి) : మెరకగౌడపాలెం గ్రామ సమీపంలో పొలాల నుంచి యథేచ్ఛగా బుసక తవ్వకాలు జరుగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఎక్స్‌కవేటర్ సహాయంతో బుసకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని, రెవెన్యూ అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై కోడూరు తహసీల్దార్ శ్రీను నాయక్‌ని వివరణ కోరగా, బుసక తవ్వకాల విషయమై సమాచారం అందిన వెంటనే తవ్వకాలు నిలిపివేయించామన్నారు.



కొల్లూరి వెంకటేశ్వరరావును అభినందిస్తున్న అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు

కొల్లూరికి పాపారావు సత్కారం

అవనిగడ్డ, మే 1 (ఆంధ్రజ్యోతి) : దివి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ టీడీపీ నేత కొల్లూరి వెంకటేశ్వరరావును రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు గురువారం ఘనంగా సత్కరించారు. అవనిగడ్డలోని కొల్లూరి వెంకటేశ్వరరావు ఇంటి వద్ద ఆయనను కలసిన పాపారావు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేయగా, అంద్రాజు శ్రీనివాసరావు, చిలకలపూడి నారాయణరావు పాల్గొన్నారు.

తీర గ్రామాలకు మండలి ఫౌండేషన్ తాగునీరు సరఫరా

నాగాయలంక, మే 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తీరగ్రామాల దాహార్తిని తీర్చేందుకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తాగునీటి సరఫరా చేశారు. పాత ఉపకాలి, సంగమేశ్వరం గ్రామాలకు గురువారం 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరును అందించారు. మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువ నేత మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 460

రాష్ట్ర ట్రెజరీస్ అండ్ అక్కౌంట్స్ సర్వీసెస్ అసోసియేట్ ఉపాధ్యక్షుడి ఎన్నిక

గుడివాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సర్వీసెస్ అసోసియేట్ ఉపాధ్యక్షుడిగా గుడివాడ సబ్ ట్రెజరీ కార్యాలయ ఎస్‌టీవో బి.జ్యోతీశ్వరరావు ఎన్నికయ్యారు. గురువారం స్థానిక ట్రెజరీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పెన్షనర్లు, ఉద్యోగులు జ్యోతీశ్వరరావును ఘనంగా సత్కరించారు.


ఎస్‌టీవో జ్యోతీశ్వరరావును సత్కరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ప్రమాదాలకు నిలయం .. జాతీయ రహదారి

● స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదాలు నిత్యకృత్యం ● పట్టించుకోని అధికారులు

(ఆంధ్రజ్యోతి - పామర్రు): మచిలీపట్నం - విజయవాడ ప్రధాన జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. మండల పరిధిలో కురుమద్దాలి నుంచి జుజ్జవరంగ్రామం వరకు దాదాపు అటునుంచి ఇటువైపుకు 8కిలోమీటర్ల మేర పామర్రుకు బైపాస్‌రోడ్డును నిర్మించారు. ఈ రహదారిపై కనుమూరు, బల్లిపర్రు అడ్డరోడ్డు, జుజ్జవరం, కోండిపర్రు అడ్డరోడ్డు గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఈ జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో మితిమిరిన వేగంతో వాహనాలను నడపడంవల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీనికితోడు ఆటోలు, మోపెడ్‌దారులు ఇష్టారాజ్యంగా వాహనాలు నడపడం కూడా ప్రమాదాలకు మరోకారణంగా ఉంది.


బల్లిపర్రు అడ్డరోడ్డు వద్ద..


జుజ్జవరం గ్రామంలో ..

అంతంత మాత్రంగానే పోలీసుల గస్తీ...

జాతీయ రహదారిపై రోడ్డుప్రమాదాలను నియంత్రించేలా పోలీసులు గస్తీ నిర్వహించాల్సి ఉంది. అయితే బల్లిపర్రు, జుజ్జవరం, కోండిపర్రు అడ్డరోడ్డు ప్రాంతాల్లో జాతీయ రహదారిపై పోలీసుల గస్తీ అంతంత మాత్రంగానే ఉండడం వల్ల తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు సర్వత్రా వినవస్తున్నాయి. దీంతోపాటు అర్ధరాత్రి నుంచి తెల్లవారే వరకు జాతీయ రహదారి వెంట ఉన్న మద్యం బెల్టుషాపులు, హోటల్స్ తెరచి ఉన్నా ఏ ఒక్క అధికారి పట్టించుకున్న దాఖలాల్లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలతోపాటు రాత్రివేళల్లో స్టాపర్ బోర్డులు ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి
మచిలీపట్నం-విజయవాడ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. రాత్రి వేళల్లో మద్యం దుకాణాలు, హోటళ్లకు టైమ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి.
సుధాకర్ , బల్లిపర్రు సర్పంచ్

విధిలైట్లు వెలిగేలా చూడాలి
జాతీయ రహదారిపై వీధిదీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. హోటళ్ల వద్ద రోడ్డు మధ్య వరకు వాహనాలు నిలిపి ఉంచకుండా చర్యలు తీసుకోవాలి
తమ్మారెడ్డి సంజీవరావు

ప్రజలు భాగస్వామ్యం అనివార్యం

ప్రధాన కూడళ్లలో గస్తీ నిర్వహిస్తున్నాము. ప్రయాణికులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ప్రధానంగా రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై లైట్లు వెలగడం లేదు. దీంతో చీకటి వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.
రాజేంద్రప్రసాద్ , ఎస్సై


ఎన్‌సీసీ క్యాడెట్స్‌ను అభినందిస్తున్న ఎల్.ఆర్.కె ప్రసాద్ , కె.ఎస్ అప్పారావు

ఎన్‌సీసీ క్యాడెట్స్ ప్రతిభ

గుడివాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల పెద్దాపురం, నవోదయ విద్యాలయలో జరిగిన ఐడీఎస్ఎస్ ట్రైనింగ్ క్యాంపులో నిర్వహించిన ఇంటర్ డైరెక్టరేట్ షూటింగ్ పోటీల్లో స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచారని కళాశాల పాలకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు ఎల్.ఆర్.కె ప్రసాద్, కె.ఎస్ అప్పారావులు తెలిపారు. గురువారం స్థానిక కళాశాల ఆవరణలో ప్రతిభ చాటిన క్యాడెట్స్‌ను అభినందించారు. ఎన్‌సీసీ క్యాడెట్స్ చేబ్రోలు సన్నీ, ఎం.వరుణ్‌కుమార్, పి.ఆదిత్య యువరాజ్, పి.వెంకటరమణ, టి.కృష్ణప్రసాద్, బి.మానస, కె.రాములమ్మ, షేక్ రహీమున్నీసాలు ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు 18 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కాకినాడ మెరిట్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్ పద్మజ, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ ఎం.డి సలీం తదితరులు క్యాడెట్స్‌ను అభినందించారు.


ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

షర్మిలపై చర్యలు తీసుకోవాలి : బీజేపీ

గుడివాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : దేశంలో జరుగుతున్న మతఘర్షణలకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ కారణమని అనుచిత వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు యర్రపోతు అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఈమేరకు ఫిర్యాదు అందజేశారు. దేశప్రధానిపై నిరాధారణ ఆరోపణలు చేయడం దారుణమన్నారు. వెంటనే షర్మిలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్తకిరణ్, శ్రీనివాసరావు, గంజి చక్రధర్, దిమ్మిటి రాజేంద్రవర ప్రసాద్, పోలాసి సాయిరమేష్, బడుగు రాము, ఆముదాలపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : వెనిగండ్ల

గుడివాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి శిక్షణా శిబిరాన్ని ఆయన సతీమణి సుఖదాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల క్రికెట్, వాలీబాల్, స్కేటింగ్, బాస్కెట్‌బాల్ క్రీడలను ఆడారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కమిటీ సభ్యులు డాక్టర్ పొట్లూరి వంశీకృష్ణ, పిన్నమనేని వెంకటరామయ్య, రవికుమార్, ప్రవీణ్‌కుమార్ జైన్, తిరుపతయ్య, డీఎస్‌డీవో ఝాన్సీ, టీడీపీ నాయకులు సాంబశివరావు, స్టేడియం మేనేజర్ సత్యనారాయణ, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

పామర్రు :విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించడానికి గ్రంథాలయాలు దోహదం చేస్తాయని గ్రంథాలయ అధికారి ఎం. ఝాన్సీరాణి పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయాల్లో వేసవి శిక్షణా తరగతుల నిర్వహణలో భాగంగా గురువారం విద్యార్థులకు ఆంగ్లభాష, గణిత సబ్జెక్టులపై అవగాహన, నీతికథలు బోధించారు. మండల పరిధిలోని జమీగొల్వేపల్లి గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వీరంకి నాగసురేష్ విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. గ్రామ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఎంపీడీవో ఆగ్రహం

గుడ్లవల్లేరు, మే 1 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరుకాలేని అధికారులు ముందుగా సమాచరం ఇచ్చి అనుమతి తీసుకోవాలని, శాఖకు సంబంధించిన ఉద్యోగులను పంపించి గైరుహాజరవడం సరికాదని గుడ్లవల్లేరు ఎంపీడీవో టి.విజయసారథి పేర్కొన్నారు. గురువారం గుడ్లవల్లేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరు కాకుండా ఉద్యోగులను శాఖాప్రతినిధులగా పంపడం పట్ల ఆయన అభ్యతరం వ్యక్తంచేశారు. అనుమతులు లేకుండా గైర్హాజరైన అధికారులకు మెమోలు ఇస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షలు కొడాలి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలుశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. హార్టీకల్చర్ శాఖ అధికారి కీర్తి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వరి, అపరాలతో పాటు పామాయిల్ కూడా వేసుకొనేందుకు అనువైనదేనన్నారు. పశు సంవర్ధక శాఖ నుంచి డాక్టర్ వాణి హాజరై మాట్లాడుతూ పశుబీమాపై, పశువులకు నీటి తొట్టెల నిర్మాణం గురించి వివరించారు. విద్యుత్ శాఖకు సంబందించి ఇన్చార్జి ఏఈ వర కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేస్తున్న 34 కేవీ లైన్ల వల్ల వారంరోజులుగా విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్‌కు అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఎక్సైజ్, పంచాయతీరాజ్ , ఫిషరీష్ ఇలా అన్ని శాఖల సమీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు లోకరాజు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో టి.విజయసారథి

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

గుడివాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ సకాలంలో పింఛన్‌లను అందజేస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక 23,24 వార్డుల్లో సతీమణి సుఖదాతో కలిసి వెనిగండ్ల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, సాంబశివరావు, కృష్ణారావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పామర్రు : ఎన్టీఆర్ భరోసా పథకంద్వారా సామాజిక భద్రత పింఛన్ల సొమ్ము మంజూరుతో అవ్వాతాతలు, వితంతువుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. గురువారం స్థానిక గాంధీనగర్‌లో లబ్ధిదారుల ఇళ్లకు ఉదయమే వెళ్లి నేరుగా ఎమ్మెల్యే పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పింఛన్లు అవ్వాతాతల ఆర్థిక అవసరాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అధికారంలోకి వచ్చిన నాటినుంచి రూ.4వేలు లబ్ధిదారులకు ప్రతినెలా మొదటి తేదీనే అందిస్తున్నామన్నారు. పింఛన్ పొందుతున్న భర్త చనిపోతే మరసటి నెలనుంచే అతని భార్యకు ఆ పింఛన్ బదాలయింపు చేసి అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం అందించే ఈ పింఛన్లను లబ్ధిదారులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ అభివృద్ధికి సహకరిస్తా

● ఎంపీ బాలశౌరి

గుడివాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రజావేదికలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పట్టణం చివరి వరకు 3 కిలోమీటర్లు ఎండ్ టు ఎండ్ అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటుకు రూ.18 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. పి-4లో భాగంగా గుడ్లవల్లేరులో ప్రయోగాత్మకంగా రూ.20 కోట్లతో ప్రాజెక్టును చేపట్టబోతున్నామన్నారు. గుడివాడ-కంకిపాడు గ్రీన్‌ఫీల్డ్ రహదారికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు , జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జి పరిశీలన

వచ్చే ఏడాది మార్చి నాటికి గుడివాడలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలో తీసుకువస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. గురువారం పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆర్‌వోబీని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావులతో కలిసి పరిశీలించారు. అనంతరం నేషనల్ హైవే అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధుల ద్వారా నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణానికి ఒకటి రెండు చోట్ల భూసేకరణ సమస్యను మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ప్రధానంగా రైల్వే గేటు వద్ద నిర్మాణాలకు అనుమతుల మంజూరు త్వరలో పూర్తవుతుందన్నారు. స్థానిక కేటీఆర్ కళాశాల వద్ద అండర్ పాస్ నిర్మాణ పనులు సైతం త్వరితగతిన మొదలుపెడతామన్నారు. జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నేషనల్ హైవే ఏఈ శరత్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు, కన్సల్టెన్సీ ఇంజినీర్ నిరంజన్, పాల్గొన్నారు.


బ్రిడ్జి మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎంపీ బాలశౌరి

సీసీ రోడ్లు ప్రారంభం

పామర్రు: గ్రామీణ ప్రాంత ప్రజలకు సౌకర్యవంతమైన రహదారుల కల్పించడమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యంతో ముందుకు సాగుతుందని బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి అన్నారు. పామర్రు పంచాయతీ పరిధిలో పల్లెపండుగ కార్యక్రమంద్వారా ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.19.30లక్షలతో సాయినగర్, అగ్నిమాపక కేంద్రం బజారులో నిర్మించిన, 3సీసీ రోడ్లను స్థానిక ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజాతో కలసి గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే కుమార్‌రాజా మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేసి శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు.నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, మండల టీడీపీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, జిల్లా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, తాడిశెట్టి మధు, ఎంపీడీవో కె.జ్యోతి, పీఆర్‌ఏఈ రామారావు, వార్డుసభ్యులు మంతెన రామాంజనేయులు, దాలిపర్తి ప్రసాద్, జన్ను శోభన్‌బాబు, సుబ్రహ్మణ్యం, కోటిపాండు పాల్గొన్నారు.


గ్రామస్థాయి అధికారులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ప్రజలను తరలించేందుకు సన్నాహాలు

గుడ్లవల్లేరు, మే 1 (ఆంధ్రజ్యోతి) : శుక్రవారం అమరావతిలో నిర్వహించనున్న అమరావతి రాజధాని పుననిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని మోదీ కార్యక్రమానికి ప్రజలను తరలించేందుకు సన్నాహక కార్యక్రమాలను డోకిపర్రులో గ్రామ పార్టీ అధ్యక్షలు వీరమాచనేని శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కాగా గురువారం అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, డ్వాక్రా లీడర్లతో ఆయన సమావేశం నిర్వహించి ప్రజలను మోదీ సభకు ఎలాతీసుకు వెళ్లి, తీసుకురావాలనే అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ వీరమాచనేని నాగజయరామ్, టీడీపీ ఐటీ విభాగ ప్రతినిధి జాని తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రనగర్‌లో చోరీ

గుడివాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఓ వ్యాపారి ఇంట్లో చోరీకి యత్నించగా, యజమానుల రాకతో దొంగ పరారయ్యడు. అయితే పక్కనే ఉన్న మరో కాలనీలో భారీ స్థాయిలో చోరీకి పాల్పడినట్లు సమాచారం. స్థానిక సత్యశ్రీధర్ కల్యాణమండపం పక్క వీధిలోని ఓ వ్యాపారి ఇంట్లో చోరీకి విఫల యత్నం జరిగింది. ముందుగానే రెక్కీ నిర్వహించి ఇంట్లో వాళ్లు లేరని నిర్ధారణ చేసుకుని దొంగ బుధవారం అర్ధరాత్రి చోరీకి ప్రయత్నించాడు. లిఫ్ట్‌కు ఉన్న తాళాన్ని సైతం పగలకొట్టి, ఇంట్లోకి ప్రవేశించే క్రమంలో ఇంటి తాళం పగలకొట్టేందుకు యత్నించసాగాడు, అదే సమయంలో యజమానులు అనుకోకుండా ఇంటికి చేరుకోవడం, కారు హారన్ విని దొంగ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి దూకి దొంగ పరారయ్యాడు. అక్కడి నుంచి బైపాస్ రోడ్డు మీదగా దగ్గరలోని రాఘవేంద్రనగర్‌లోని నాలుగు అంతస్తులు ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్టు సమాచారం. పోలీసు క్లూస్ టీం సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలను సేకరించినట్లు సమాచారం. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఉత్తరప్రదేశ్‌కు చెందిన దొంగ అని, ఇటీవలే చైన్ స్నాచింగ్ కేసులో జైలు నుంచి విడుదలైనట్లు సమాచారం. చోరీకి యత్నించిన దొంగ సి.సి కెమెరాల్లో తన ముఖం కనపడకుండా సెల్‌ఫోన్‌ను ముఖానికి అడ్డుగా పెట్టుకుని, టార్చ్ వేసి వచ్చినట్టు సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. దొంగతనం విషయంలో ఎటువంటి కేసు నమోదు కాలేదని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

శ్రామికశక్తితోనే దేశాభివృద్ధి సాధ్యం

గుడివాడ, మే 1 (ఆంధ్రజ్యోతి) : కార్మికుల శ్రమ శక్తి లేనిదే దేశాభివృద్ధి సాధ్యపడదని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. గురువారం స్థానిక జైన్ సత్రంలో గుడివాడ తాలుకా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి శ్రీకాంత్, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాల్ఫిన్, నాగేశ్వరరావు, బలరాం, నాగరాజారావు పాల్గొన్నారు.

గుడివాడ : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక నెహ్రూచౌక్ సెంటర్, పురపాలక సంఘ కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, సీడబ్ల్యూసీ గోడౌన్‌లు, మార్కెట్ సెంటర్ యార్డు, సివిల్ సప్లై గోడౌన్, సీపీఐ సెంటర్, ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రి వద్ద ఏఐటీయూసీ నాయకులు కార్మిక జెండాను ఎగురవేశారు. సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, సత్యనారాయణ పాల్గొన్నారు. స్థానిక సుందరయ్యభవన్‌లో కార్మిక జెండాను సీఐటీయూ నాయకులు ఆర్‌సీపీ రెడ్డి, స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావులు ఆవిష్కరించారు. వేశపోగు యేషయ్య, పి.రజిని, శివ,నాగేంద్ర, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, సమీర్, పాల్గొన్నారు. బీజేపీ టూటౌన్ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో కార్మికులకు ఎర్రకండువాలను అందజేసి మజ్జిగ పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు సూరే గాంధీ, అంగడాల సతీష్, గోపిక, రాంబాబు, గాదె చరణ్ పాల్గొన్నారు. స్థానిక ఏలూరురోడ్డులో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు ఆధ్వర్యంలో కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. బలరాం, ప్రభు, సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

గుడివాడ రూరల్ : మేడే సందర్భంగా ఎన్‌డీఆర్ గోడౌన్ వద్ద రాధా రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో కందూరు చలమారెడ్డి, కూరాకుల బాబీ ఆర్థిక సహకారంతో 30 మంది గోడౌన్ కార్మికులకు గురువారం గుడివాడ జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ వస్త్రదానం చేశారు. జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. చలమారెడ్డి, కూరాకుల బాబీ, లోయ రాధాకృష్ణ, పాల్గొన్నారు.

పామర్రు : ప్రపంచ కార్మిక దినోత్సం 'మేడే పురస్కరించుకుని స్థానిక ఆటోస్టాండ్ వద్ద ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా జెండా ఆవిష్కరించి , కార్మికులకు స్వీట్లు పంచి కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఒడగు గంగాధర్ ప్రసాద్, బరిగెల భీమేశ్వరరావు, వేము పెదబాబు, దునుకు రఘునాథరావు వేంకటేశ్వరరావు, మూళ్లపూడి విల్సన్, ఆశా వర్కర్స్ అధ్యక్షురాలు నాగసావిత్రి, పాల్గొన్నారు. . కూచిపూడి : మొవ్వ, కూచిపూడి, కాజ, కోసూరు, పెదముత్తేవి, భట్లపెనుమర్రు తదితర గ్రామాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. సీపీఎం, సీపీఐ, కార్మిక సంఘాల నేతలు, కార్మికులు శీలం నారాయణరావు, చెరకు శ్రీనివాసరావు, సిహెచ్.సుబ్రహ్మణ్యం, శీలం కాటయ్య, కొండా నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


ఎంపీ బాలశౌరికి జ్ఞాపికను అందజేస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు